
www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక
బుధవారం 1 జనవరి 2025
సంపుటి :06   సంచిక : 214 ,   పేజీలు : 12   వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH






## 4న తెలంగాణ కేబినేట్ భేటీ

- రైతు భరోసా, పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులపై చర్చ
- యాదగిరిగుట్ట బోర్డు నియామకంపైనా చర్చకు అవకాశం
- సిఎం రేవంత్ అధ్యక్షతన సచివాలయంలో భేటీ

2 లో..

హైదరాబాద్,డిసెంబర్31( వెలుతురు): తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జనవరి 4న సాయంత్రం 4గంటలకు సచివాలయంలో జరగనుంది. రైతు

## ప్రజలకు మెరుగైన సేవల కోసం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కార్పొరేట్ స్థాయిలో శాశ్వత భవనాలు
- మొదటి దశలో నాలుగు జిల్లాల్లో నిర్మాణం
- గచ్చిబౌలిలో మోడల్ రిజిస్ట్రేషన్ కార్యాలయం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 31:** ఈ సమావేశంలో రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి జ్యోతి బుద్ధప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా వారికి మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయంగా ఈ రెండు అంశాలను ప్రధానంగా దృష్టిలో పెట్టుకుని సబ్%-%రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్ ల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రిశ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కోసం వచ్చేవారు గంటల తరబడి చెట్ల



ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ప్రభుత్వ సేవలను అందించడానికి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరించడం (రీఆర్గనైజేషన్)తో పాటు కార్పోరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను సీఎస్ఆర్ నిధులతో నిర్మించబోతున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. మంగళవారం సచివాలయంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డితో కలిసి రంగారెడ్డి హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్ గిరి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్లు, జిల్లా రిజిస్ట్రార్లతో మంత్రి సమావేశం నిర్వహించారు.

కింద వేచి చూసే పరిస్థితి లేకుండా రాష్ట్రవ్యాప్తంగా అత్యాధునిక వసతులతో శాశ్వతంగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని

2 లో..

## తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దు: హైకోర్టు

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 31:**



ఫార్ములా-ఈ కారు రేసు కేసులో తీర్పు ఇచ్చేవరకు కేటీఆర్ ను అరెస్ట్ చేయవద్దని ఆదేశించిన తెలంగాణ హై కోర్ట్ దీంతో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఊరట లభించింది. అయితే ఫార్ములా ఈ కారు రేసు కేసులో ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత తీర్పును రిజర్వ్ చేస్తున్నట్టు కోర్టు తెలిపింది. అయితే ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై హైకోర్టు లో విచారణ జరిగింది. అయితే హైకోర్టు ఇరువురీ వాదనను విన హై కోర్టు తీర్పు ను రిజర్వ్ చేసింది,

## యాడది గడిచిన ప్రజల హామీలు తీరలేదు

- మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 31:**



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకొని మరో సంవత్సరంలోకి అడుగుపెడుతోంది.ప్రజలు గంపెడాశలతో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చి మోసపోయామని భావిస్తున్నారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు విమర్శించారు, రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా ఇది ప్రభుత్వమేనా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. 75వ రాజ్యాంగ సవరణలో పార్లమెంటుకు ఎంత అధికారం ఉంటదో గ్రామపంచాయతీకి కూడా అంతే అధికారం ఉంటదని రాజీవ్ గాంధీ చెప్పారు. కానీ, కాంగ్రెస్ ఏలుబడిలో తెలంగాణలో రాజీవ్ గాంధీ మాటకు విలువలేకుండా పోయిందని ఆయన విమర్శించారు, రాజీవ్ గాంధీ బతికుంటే రేవంత్ రెడ్డి పాలనను చూసి కన్నీరుమున్నీరు అయ్యేవారు. రాష్ట్రాభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు. సర్పంచులు,

2 లో..

## 2024 సంవత్సరానికి రవాణా శాఖ ఎన్నో విజయాలతో ముగింపు

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

- ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ, స్క్రాప్ పాలసీ లాంటి సంస్కరణలు
- రోడ్డు నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు డ్రైవింగ్ లైసెన్స్ ల రద్దు
- ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో మహిళా సాధికార
- ఇప్పటి వరకు 125.50 కోట్ల మంది మహిళలు, 4225 కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణం చేసిన రికార్డు
- ఆర్టీసీ లో ఎన్నో సంస్కరణలు కొత్త బస్సుల కొనుగోలు .. ఎలక్ట్రిక్ బస్సులకు ప్రాధాన్యత
- మీడియా తో మంత్రి పొన్నం ప్రభాకర్

2 లో..






# 4న తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటి పేజీ తరువాయి..)

భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్దిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట దేవాలయానికి తితిదే తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రిమండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల అసెంబ్లీలోనూ చర్చించారు. కొత్త ఏడాది కానుకగా తెలంగాణ ప్రభుత్వం పలు హామీల అమలుకు సంబంధించి నిర్ణయం తీసుకోనుంది. అందులో భాగంగా జనవరి 4న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. సెక్రటేరియట్ లో సాయంత్రం 4 గంటలకు ఈ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. కేబినెట్ సమావేశంలో కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, బీసీ రిజర్వేషన్ లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక, ఎస్సీ వర్గీకరణ, భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల సాయం మొదలైన అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటికే రైతు భరోసా, భూభారతి, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అసెంబ్లీలో చర్చించిన విషయం తెలిసిందే. సంక్రాతి కానుకగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. అందులో భాగంగా ఇటీవల ఉపముఖ్యంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన సబ్ కేబినెట్ భేటీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, భూభారతి, నిరుపేదలకు 12 వేల ఆర్థిక సాయం తదితర అంశాలపై ఉపసంఘం సమావేశంలో చర్చించారు. మంత్రి వర్గ ఉపసంఘంలో చర్చించిన అంశాలను కేబినెట్ కు సిఫారసు చేశారు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. సబ్ కేబినెట్ లో చర్చించిన అంశాలను అభిప్రా యాలను జనవరి 4న జరగబోయే కేబినెట్ పరిగణనలోకి తీసుకోనుంది. ఉపసంఘం సిఫారసుల ఆదారంగా చర్చించి ఈ అంశాలపై నిర్ణయం తీసుకోనున్నారు. కొత్త సంవత్సరం, సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రజలకు శుభవార్త చెప్పేందుకు మరికొన్ని పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ మొదలుపెట్టింది. జనవరి నాలుగున రాష్ట్ర ప్రజలకు దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన జారీ చేయనుంది .

## యాడది గడిచిన ప్రజల హామీలు తీరలేదు

(మొదటి పేజీ తరువాయి..)

ఎంపీటీసీలు, జడ్పీటీసీల పదవికాలం ముగిసినా కూడా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడం లేదని ఆయన ఆరోపించారు, గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లను పెట్టి పాలన చేస్తున్నారు. కార్యదర్శులు వాళ్ల సొంత డబ్బులతో గ్రామాల్లో చిన్నచిన్న పనులు చేయిస్తున్నారు. గ్రామాల్లో ఎక్కడా చూసినా కూడా చెట్లు ఎండిపోతున్నాయి. మురికి కాలువల నుండి మురుగు వాసన, దోమలతో ప్రజలు అనారోగ్యానికి గురైతున్నారని కాసం ఆందోళన వ్యక్తం చేశారు, ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో చూస్తే ఏవిధంగా ఉందో కనబడుతలేదా..? బిల్లులు రాక మాజీ సర్పంచులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గ్రామపంచాయతీలకు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు,ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ భర్తీ చేస్తామన్నరు. ప్రజల బాగోగులు చూసే ఖాళీలు చాలా ఉన్నాయి. వాటినెందుకు భర్తీ చేస్తలేరు.?సంక్రాంతి లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. సంక్రాంతికి ఇంకా 13రోజులే ఉంది. ఇప్పటివరకు బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అతీగతీ లేదని కాసం విమర్శించారు,ఒకవేళ ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాఆగ్రహానికి రేవంత్ రెడ్డి గురైతడని భయపడుతున్నడని ఆయన విమర్శించారు, ప్రజాసమస్యలను ప్రక్కదోవ పట్టించడానికి రేవంత్ రెడ్డి రోజుకోఆట ఆడుతున్నాడు. అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్రంలో లక్షలకోట్ల అవినీతిజరిగింది.అధికారంలోకి వచ్చాక అవినీతిసొమ్మును కక్కిస్తా అని చెప్పాడు. ఇప్పటివరకు జరిగిందేమీ లేదని చెప్పాడు, రూ.41వేల కోట్లతో రుణమాఫీ అని చెప్పి రూ.22వేల కోట్లతో చేశారు. జనగామ జిల్లా నిడిగొండ గ్రామంలోని పరపతి సంఘం కోఆపరేటివ్ సోసైటీలో అర్హులైన 300మంది రైతులకు రుణమాఫీ జరగలేదని ఆయన ఆరోపించారు, ఎందుకు జరగలేదని ఆరా తీస్తే ఒక్కొక్క ఆధార్ కార్డుతో నలుగురు రైతులకు లింక్ పెట్టి అధికారులు అవినీతి చేశారు. రైతులంతా కలెక్టర్ కి అప్లికేషన్ ఇచ్చినా ఇప్పటివరకు వారికి న్యాయం జరగలేదన్నారు పరపతి సంఘం సొసైటీలలో కాంగ్రెస్ పార్టీ నాయకులే అవినీతి చేస్తున్నారు. సంక్రాంతికి రైతు భరోసా ఇస్తామన్నరు. మొదటి దఫా, రెండవ దఫాతో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.26వేల కోట్లు బాకీ ఉంది. ఎన్నికల ముందు ఓఆర్ఆర్ క్రాంటాక్టు రద్దు చేస్తామని చెప్పింద్రు.. అధికారంలోకి వచ్చాక క్రాంటాక్టర్ తో బేరం కుదుర్చుకొని రద్దు చేయలేదు. హైడ్రా పేరుతో అతలాకుతలం చేసి బడా క్రాంటాక్టర్లను బెదిరించి గజానికి రూ.55 కమీషన్లు తీసుకొని కమీషన్ల ప్రభుత్వంగా పేరు మార్చింద్రు. అని కాసం అన్నారు, హైడ్రా పేరుతో ఒక్క చెరువుకైనా హద్దులు వేసిన్రా. సినిమా హిరో మీద అటాక్ చేసిన్రు సినీ ఇండ్రస్ట్రీతో బేరం కుదుర్చుకున్నరు. పదవి కాపాడుకోవడం కోసం పార్టీ హైకమాండ్ కు కప్పం కట్టాలి కాబట్టి రేవంత్ రెడ్డి బేరాలు కుదుర్చుకొని బేరాల సంస్కృతికి తెరలేపింద్రు. ఎమ్మెల్సీ కవిత బీసీల గురించి గొప్పగా మాట్లాడుతున్నరు. బీసీలకు జరుగుతున్న అన్యాయం మీద దీక్షలు చేస్తానని చెప్పింద్రు. మరి, బీఆర్ఎస్ పార్టీలో బీసీలకు ఎంత ప్రాధాన్యత ఉందో కవిత చెప్పాలి. దళిత ముఖ్యమంత్రిని చేస్తామన్నరు చేయలేదన్నారు రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు బీసీల రిజర్వేషన్లను మైనారిటీలకు కలిపితే దాన్నే కొనసాగించింద్రు. ఎన్టీరామారావు బీసీలకు 33శాతం రిజర్వేషన్లను పెడితే బీఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని కుదించింది. ఉదయ్ పూర్ డిక్లరేషన్ అమలు చేస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి గప్పాలు కొట్టిండు. పార్లమెంటు పరిధిలో రెండు ఎమ్మెల్యే సీట్లను బీసీలకు కేటాయిస్తమని చెప్పి ఇవ్వలే. నామినేటెడ్ పోస్టులను బీసీలకే ఎక్కవ ఇస్తమని చెప్పి 56 పోస్టులల్లో 11పోస్టులే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చింద్రు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల ముందు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని డ్రామా ఆడుతున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బీసీ, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయకుండా దగా చేసిన్రు. పీవీ నరసింహరావు ను అవమానపరచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు...ఇప్పుడు వారి మీద ప్రేమ చూపుతున్నారు. మన్మోహన్ సింగ్ చనిపోతే ప్రధాని నరేంద్రమోదీ గారు కేబీనేట్ తో చర్చలు జరిపి వారి కుటుంబంతో మాట్లాడి దహన సంస్కారాలు నిర్వహించారు. దానిని కూడా రాజకీయాలు చేస్తున్న నీచమైన సంస్కృతి కాంగ్రెస్ పార్టీది. సంతాప దినాలు ప్రకటిస్తే క్రిస్మస్, న్యూ ఇయర్ వేడుకల కోసం రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లడం వారి నాయకుడి పట్ల ఉన్న ప్రేమ, అభిమానం స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరు, చేస్తున్న అవినీతిని ప్రజలు గమనిస్తున్నారు. వచ్చే కొత్త సంవత్సరంలోనైనా ప్రజల గురించి ఆలోచన చేసి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని సలహా ఇస్తున్నాం. లేకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదు.భారతీయ జనతా పార్టీ తరపున ప్రజల పక్షాన కొట్లాడుతాం. వచ్చే సంవత్సరం మొత్తం ఆరు గ్యారంటీలు, ఇచ్చిన హామీల అమలుకు ఉద్యమాలకు శ్రీకారం చుడతాం. ప్రజలకు న్యాయం జరిగేవరకు కొట్లాడుతం ఈ మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు వెంకట్ రెడ్డి, రాణి రుద్రమ బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవల కోసం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ

(మొదటి పేజీ తరువాయి..)



ఇందుకు అవసరమైన భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ప్రస్తుతం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని మిగిలినవన్నీ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని ఈ పరిస్థితిని మార్చడానికి అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో దశలవారీగా నిర్మిస్తామని మంత్రి తెలిపారు, మొదటి దశలో సంగారెడ్డి జిల్లాలో సంగారెడ్డి, పటాన్ చెరువు, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఉప్పల్ లో, రంగారెడ్డి జిల్లాకు సంబంధించి కందుకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఫోర్త్ సిటీలో, గండిపేట, శేరిలింగంపల్లి, రంగారెడ్డి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కార్యాలయం, మూడు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మిస్తున్నామని ఈ నెలలోనే దీనికి శంఖుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక మోడల్ గా ఉంటుందన్నారు. హైదరాబాద్ జిల్లాకు సంబంధించి బంజారాహిల్స్, ఎస్ఆర్ నగర్, గోల్కొండ మూడు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను షేక్ పేట్ ప్రాంతంలో ఒకేచోట నిర్మించాలని నిర్ణయించామని తెలిపారు.మొదటి దశలో నిర్మించే సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు కనీసం మూడు ఎకరాల్లో ఉంటుందని పది నుండి పదిహేను వేల స్క్వేర్ ఫీట్లలో భవన నిర్మాణం ఉంటుందని వెయిటింగ్ హాలు, తాగునీటి సదుపాయము, విశాలమైన పార్కింగ్ వంటి వసతులు ప్రధానంగా ఉండేలా డిజైన్ రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. డిమాండ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కొత్త సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు సమర్థవంతమైన సేవలు లభిస్తాయని మంత్రి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు,ఇంటి గ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు.సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతిని నిర్మూలించేందుకు వీలుగా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను తక్షణమే రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

# 2024 సంవత్సరానికి రవాణా శాఖ ఎన్నో విజయాలతో ముగింపు

(మొదటి పేజీ తరువాయి..)

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 31:** 2024 లో ప్రజా పాలన లో రవాణా శాఖ అత్యుత్తమ ప్రదర్శన కబర్చింది మంత్రి పొన్నం ప్రభాకర్ నిరంతర కృషి తో రవాణా శాఖ అన్ని రంగాల్లో విజయం సాధించింది. ఇక ఆర్టీసీ లో మహిళలకు ఉచితంగా ప్రయాణం రాష్ట్రం మహిళల ఆర్థిక వృద్ధి సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.రవాణా శాఖ నోటిఫై చేసిన ఉద్యోగాలు 113 AMVI పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వబడింది, అందులో 112 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు మరియు 97 మంది అభ్యర్థులకు నియామకాలు జారీ చేయబడ్డాయి. 15 పోస్టులు ధృవీకరణలో ఉన్నాయి. TSLPRB ద్వారా 63 ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వబడింది. అందులో 54 మంది అభ్యర్థులు ఇప్పటికే ఫిబ్రవరి, 2024లో డిపార్ట్‌మెంట్‌లో చేరారు. టీజీపీఎస్సీ గ్రూప్-IV కేడర్ ద్వారా నవంబర్, 2024లో 10 మంది జూనియర్ అసిస్టెంట్లుఎంపికయ్యారు. మార్చి 15, 2024 న, తెలంగాణ వాహనాల కోసం వాహన రిజిస్ట్రేషన్ కోడ్‌లో "టీఎస్ " నుండి "టిజి "కి మార్పును రవాణా శాఖ ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో నమోదైన వాహనాలకు ప్రత్యేక గుర్తింపును కల్పించేందుకు ఈ మార్పును అమలు చేశారు. ఇప్పటివరకు 8,04,255 వాహనాలు టిజి లో రిజిస్ట్రేషన్ చేసుకున్నాయని మంత్రి తెలిపారు,ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ లో జీహెచ్ఎంసీ పరిధిలో ఏటా సగటున 5 లక్షల వాహనాలు చేరడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ వచ్చిన తరువాత నవంబర్ 16 నుండి డిసెంబర్ 30 వరకు 8497 ఎలక్ట్రిక్ వాహనాలుకొనుగోలుచేయబడ్డాయి.ఒక రోజులో వాహనాలు ప్రయాణించే కిలోమీటర్ల సంఖ్య కూడా పెరుగుతూ ఏటా 6-8% అదనపు కార్బన్ ఫుట్ ప్రింట్‌కు దారి తీస్తోంది. ఇంధన వినియోగం కూడా సంవత్సరానికి 8-10% పెరుగుతూ అధిక నలుసు పదార్థం మరియు కార్బన్ డయాక్సైడ్‌కు దారి తీస్తుంది. వాహనాల నుంచి వెలువడే పర్టిక్యులేట్ మ్యాటర్ మరియు శబ్ద కాలుష్యం వల్ల వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి మరియు ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడానికి, తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేసిన మరియు రిజిస్టర్ చేయబడిన వివిధ రకాల ఎలక్ట్రిక్ వాహనాలకు 100% రోడ్డు పన్ను మరియు రిజిస్ట్రేషన్ ఫీజులను మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2సంవత్సరాల ప్రారంభ కాలానికి తెలంగాణలో 31.12.2026 వరకు ఈ పాలసీఅమలులోఉండనుంది.సాధారణ పెట్రోల్/డీజిల్ కారుతో పోల్చితే ఎలక్ట్రిక్ కారు వినియోగంపై సంవత్సరానికి నిర్వహణ మరియు ఇంధన వ్యయంలో మొత్తం అంచనా పొదుపు సంవత్సరానికి రూ.1,00,000 వరకు ఉంటుంది. రవాణా శాఖకు ఇప్పటి వరకు ప్రత్యేక లోగో లేదు. రవాణా శాఖకు ప్రత్యేకంగా కొత్త లోగోను మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో ప్రభుత్వం ఆమోదించింది.తెలంగాణ ప్రభుత్వం వెహికల్ ఫ్లీట్ ఆధునీకరణ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో రిజిస్టర్డ్ వెహికల్స్ స్క్రాపింగ్ ఫెసిలిటీస్ ( ఆర్వీ సీఎఫ్ ) మరియు ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్స్ (ఎటిఎస్ ) అమలు ఉంటుంది. ఈ చొరవ జీవితాంతం-జీవిత వాహనాలను దశలవారీగా తొలగించడం, రహదారి భద్రతను మెరుగుపరచడం మరియు పరిశుభ్రమైన వాతావరణాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తం ?296 కోట్ల బడ్జెట్‌తో రాష్ట్రవ్యాప్తంగా ముప్పై-ఏడు ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్‌లు (ఎటిఎస్ ) సౌకర్యాలు ఆమోదించబడ్డాయి, ఇది మన రహదారులపై పర్యావరణ సుస్థిరత మరియు భద్రత దిశగా ఒక ప్రధాన అడుగు. పాఠశాలల్లో పిల్లల ట్రాఫిక్ అవేర్‌నెస్పార్కులుచిన్నవయసులోనే పిల్లలకు ట్రాఫిక్, రోడ్డు భద్రతా జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు విద్యాశాఖ సమన్వయంతో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కులను ఏర్పాటు చేయాలని డిపార్ట్‌మెంట్ నిర్ణయించింది. చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కుల ఏర్పాటుకు 52 పాఠశాలలు ముందుకు వచ్చాయి.పొల్యూషన్ టెస్టింగ్ స్టేషన్ల నెట్‌వర్కింగ్ - కాలుష్య పరీక్షా స్టేషన్ల ఆన్‌లైన్ నెట్‌వర్కింగ్ కొనసాగుతుంది మరియు స్టేషన్ల ద్వారా జారీ చేయబడిన పి యు సి సర్టిఫికేట్లు ఆర్టీఏ ఎం -వాలెట్ అప్లికేషన్‌లో అందుబాటులో ఉన్నాయి మరియు డిసెంబర్-2023 నుండి 5,40,756 ఆన్‌లైన్ పి యు సి సర్టిఫికెట్లు జారీ చేయబడ్డాయి.వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్ - మహిళా ప్రయాణీకుల భద్రత మరియు భద్రతను నిర్ధారించడానికి తెలంగాణలో వెహికల్ ట్రాకింగ్



సిస్టమ్ అమలు చేయబడుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ట్రాన్స్‌పోర్ట్ %డ% నాన్ ట్రాన్స్‌పోర్ట్ ఆటో డ్రైవర్లు/ హెూంగార్డులు/ వర్కింగ్ జర్నలిస్ట్‌లు" కోసం సామాజిక భద్రతా పథకం రూ. 5,00,000/- మాత్రమే (రూ. ఐదు లక్షలు మాత్రమే).ప్రమాద మరణ బీమా పథకం రూ. 5,00,000/- 13,11,072 ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లు/ఆటో డ్రైవర్లను కవర్ చేస్తుంది. ఏప్రిల్ 1 నుండి ఇప్పటి వరకు డ్రంక్ అండ్ డ్రైవ్,రోడ్డు నిబంధనలు పాటించని వాహనదారులకు 4577 డ్రైవింగ్ లైసెన్స్‌లు సస్పెండ్ చేయబడ్డాయి. వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు సులభంగా చేరుకోవడానికి ఇబ్రహీంపట్నం మరియు మణికొండలో రెండు కొత్త కార్యాలయాలు నిర్మించబడ్డాయి. ఇక ఆర్టీసీ లో ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించడం జరిగింది.మహిళల సాధికారికతే లక్ష్యంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని పెద్ద ఎత్తునమహిళలువినియోగించుకుంటున్నారు.ఇప్పటి వరకు 125.50 కోట్ల మంది మహిళామణులు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకున్నారు. రూ.4225.00 కోట్ల రవాణా ఖర్చులను ఆదా చేసుకున్నారు. మహాలక్ష్మి- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ స్కీంను విజయవంతంగా అమలు చేయడంలో ఆర్టీసీ ఉద్యోగులు కీలకపాత్ర పోషిస్తున్నారు. నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తూ.. ప్రశాంత వాతావరణంలో ఈ స్కీంను ఆర్టీసీ సిబ్బంది అమలు చేస్తున్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రస్తుతం ప్రతి రోజు సగటున 58 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. మహాలక్ష్మి స్కీం ప్రారంభించకముందు 45 లక్షల మంది రాకపోకలు సాగించేవారు. మహాలక్ష్మి- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ స్కీంను అమలు చేయడం వల్ల ప్రతి రోజు సగటున దాదాపు 12 లక్షల మంది ప్రయాణికులు పెరిగారు. గతంతో పోల్చితే 27 శాతం మంది అదనంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. మహాలక్ష్మి అమలుకు ముందు 40 శాతం మంది మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తే.. ఇప్పుడా సంఖ్య 65 శాతానికి పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం మహిళలతో పాటు ఆర్టీసీకి ఆర్థికంగా మేలు చేస్తోంది. రవాణా చార్జీలను మహిళలు ఆదా చేసుకుంటున్నారు. జీరో టికెట్ల నగదును ఆర్టీసీకి ప్రభుత్వం ఎప్పటికప్పుడు రీయంబర్స్ చేస్తుండటంతో ఆర్టీసీ నష్టాల నుంచి లాభాల బాటల్లోకి వెళ్లింది. కొత్త బస్సుల కొనుగోలు మహాలక్ష్మి పథకం అమలు వల్ల ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగింది. ఆ రద్దీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ కొత్త బస్సులను కొనుగోలు చేస్తోంది. ఏడాది కాలంగా 1389 కొత్త బస్సులను అందుబాటులోకి తెచ్చింది. మొదటిసారిగా హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో 10 రాజధాని ఏసీ బస్సులను ప్రవేశపెట్టడం జరిగింది. హైదరాబాద్ నుంచి పలు జిల్లా కేంద్రాలకు 75 డీలక్స్ బస్సులను వాడకంలోకి తెచ్చింది. అలాగే, రాజధాని హైదరాబాద్ లో 125 మెట్రో డీలక్స్ బస్సులు అందుబాటులోకి వచ్చాయి. పర్యావరణహితమైన ప్రయాణ అనుభూతిని కలిగించడంతో పాటు కాలుష్య నివారణకు హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్ లలో 251 ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ ప్రారంభించింది. హైదరాబాద్ లో353, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, నల్లగొండ, సూర్యాపేటలో 446 ఎలక్ట్రిక్ బస్సులను 2025 మార్చి నాటికి అందుబాటులోకి రానున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ లో కాలుష్య నివారణ కోసం సిటీలో మొత్తం ఎలక్ట్రిక్ బస్సులను నడిపేలా ప్లాన్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ ప్లాన్ చేస్తోంది. దశల వారీగా 2400 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వస్తాయి.ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత నిబద్ధతతో పనిచేస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తోన్న ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న 2017 పీఆర్సీని ప్రకటించడం జరిగింది. 21 శాతం ఫిట్ మెంట్ తో కూడిన వేతనాన్ని ఈ ఏడాది మే నెల నుంచి ఉద్యోగులకు సంస్థ అందజేస్తోంది. ఈ పీఆర్సీ వల్ల 42057 ఉద్యోగులకు, 11014 రిటైర్డ్ ఉద్యోగులకు లబ్దిచేకూరింది. ఆర్పీఎస్-2013 బాండ్ల పెండింగ్ బకాయిలు రూ.280 కోట్లను విడుదల చేసి.. ఉద్యోగుల బ్యాంక్ ఖాతాల్లోఆ నగదును సంస్థ జమచేసింది. ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు రూ.కోటి ప్రమాద బీమాను సంస్థ అందజేస్తోంది.రాష్ట్రవ్యాప్తంగా విధుల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన అధికారులు, ఉద్యోగులను గుర్తించి.. 440 మందిని అవార్డులతో సత్కరించడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు,ఆర్టీసీ సిబ్బంది ఆరోగ్య సంరక్షణకు పెద్ద పీట వేస్తూ హైదరాబాద్ తార్నాకలోని ఆర్టీసీ ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా తీర్చిదిద్దడం జరిగింది. ఈ ఆస్పత్రిలో పూర్తిస్థాయి ఎంఆర్ఐ, సిటీ స్కాన్ సౌకర్యంతో పాటు ఎమర్జెన్సీ వార్డు, 24 గంటల ఫార్మసీ, ఫిజియోథెరఫి యూనిట్ కొత్తగా ఏర్పాటు. ఆర్టీసీలోని ప్రతి ఒక్క ఉద్యోగికి గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ పేరుతో వైద్య పరీక్షలను నిర్వహించి.. వారి హెల్త్ ప్రొఫైల్స్ ను ఆర్టీసీ రూపొందించింది. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కొత్తగా డిస్పెన్సరీని ఏర్పాటు చేయడంతో పాటు 15 డిస్పెన్సరీలను అప్ గ్రేడ్ చేయడం జరిగింది. ఆర్టీసీలో దాదాపు 12 ఏళ్ల తర్వాత 3038 పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అనుమతి ఇచ్చింది. ఈ పోస్టులకు సంబంధించిన నియామక ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. ఆయా పోస్టులను వీలైనంత త్వరగా ప్రభుత్వం భర్తీ చేస్తుంది. ఏడాదిలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన, మెడికల్ అన్ ఫిట్ అయిన 557 వేల మంది ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద సంస్థ ఉపాధి కల్పించింది. రెండు కొత్త డిపోల ఏర్పాటు పెద్దపల్లి జిల్లా కేంద్రంతో పాటుములుగుజిల్లాఏటూరునాగారంలో డిపోల ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. పెరిగిన రద్దీకి అనుగుణంగా రాష్ట్రంలోని బస్ స్టేషన్లలో ప్రయాణికుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగింది. బస్ స్టేషన్లలో ప్రయాణికులు కూర్చోవడానికి వీలుగా 1075 సీట్ల ఏర్పాటుతో పాటు 552 ఫ్యాన్లు, 25 వాటర్ కూలర్లు, 46 మహిళా టాయిలెట్స్ బ్లాక్స్ ని నిర్మించడం జరిగింది. హుస్నాబాద్ బస్ స్టేషన్ ని సుందరీకరించడంతో పాటు జనగామ బస్ స్టేషన్ ని విస్తరించడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు,ప్రయాణికులకు రాయితీలు హైదరాబాద్ లో మెట్రో ఎక్స్ ప్రెస్ జనరల్ పాస్ దారులకు ఏసీ సర్వీసుల్లో 10 శాతం రాయితీని ఇవ్వడం జరిగింది.ఎయిర్ పోర్ట్ మార్గంలో తిరిగే పుష్పక్ బస్సుల్లో ముగ్గురు అంత కన్నా ఎక్కువ మంది ఒకే సారి కలిసి ప్రయాణిస్తే టికెట్ లో 10శాతంరాయితీనిఅందిస్తోంది.మెట్రో డీలక్స్ పాస్ నపునరుద్దరించడం జరిగింది. పెళ్లిళ్లు, ముహుర్తాలు, విహారయాత్రల కోసం బస్సులను బుక్ చేసుకునే బస్ ఆన్ కాంట్రాక్ట్(అద్దెకు బస్సులు) చార్జీలను సంస్థ తగ్గించింది. ఇతర అంశాలు ఏడాదిలో బస్ ఆన్ కాంట్రాక్ట్ కింద 15171 బస్సులను పెళ్లిళ్లు, ముహుర్తాలు, విహారయాత్రల కోసం అద్దెకు ప్రజలు బుకింగ్ చేసుకున్నారు. కార్గో సేవలను మరింతగా విస్తరించడంలో భాగంగా రాజధాని హైదరాబాద్ లో పార్శిళ్ల హెూం డెలివరీ సదుపాయాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. సాంకేతికత ద్వారా ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలను సంస్థ అందిస్తోంది. అందులోభాగంగా బస్సుల కదలికలను పసిగట్టేందుకు 9320 బస్సులకు ట్రాకింగ్ సదుపాయాన్ని సంస్థ ఏర్పాటు చేసింది. ఆ బస్సులను గమ్యం యాప్ నకు అనుసంధానం చేయడం జరిగింది. ప్రసిద్ధమైన మేడారం జాతరకు భక్తుల సౌకర్యార్థం 3515 ప్రత్యేక బస్సులను సంస్థ నడిపింది. 19 లక్షల మంది భక్తులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసింది. శ్రీ రామనవమి సందర్భంగా 47,092 మంది భక్తులకు భద్రాద్రి రాములోరి తలంబ్రాలను లాజిస్టిక్స్ విభాగం అందజేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు,








# హయత్ నగర్ కోర్టు లో న్యాయవాదుల సంఘం 2025 కాలాసూచి ఆవిష్కరణ

## - బొడ్డు బిక్షపతి గౌడ్.



**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 31:** హయత్ నగర్ కోర్టు లో న్యాయవాదుల పరస్పర సహకార సంఘం అధ్యక్షులు పిల్లర్ శెట్టి శ్రీనాథ్ ,సంచాలకులు బాచిరెడ్డి శాయిరెడ్డిల సూచనలమేరకు న్యాయవాదుల పరస్పర సహకార సంఘం కాలాసూచి ని మంగళ వారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు బిక్షపతి గౌడ్ ఆవిష్కరించారు , ఈ ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల పరస్పర సహకార సంఘం న్యాయవాదుల కొరకు ఎన్నో కార్యక్రమలు చేపడుతున్నదని అందులో భాగంగా న్యాయవాదుల కొరకు ఈ కాలాసూచి ని ఆవిష్కరించడం జరిగిందన్నారు, న్యాయవాదులందరు ఈ కాలాసూచి ని ఉపయోగించు కోవాలని సూచించారు .

ఈ కార్యక్రమం లో న్యాయవాదులు పరస్పర సహకార సంఘం గుమస్తా అనిత, హయత్నగర్ సంయుక్త కార్యదర్శి బండి నరేష్, కోశాధికారి తొర్పునూరి ఈశ్వర్ గౌడ్, గ్రంథాలయ కార్యదర్శి మేకల సతీష్, కార్యనిర్వాహక సభ్యులు సోమపంగు రాజేష్, అవనగంటి నాగిరెడ్డి, సీనియర్ న్యాయవాది మోడెమ్ ప్రభాకర్ గౌడ్, గజ్జలు సైదిరెడ్డి, సత్యనారాయణ, కోర్టు సూపరింటెండెంట్స్ దార రాములు, వార్యా శారదా, నాజర్ లక్ష్మినరస్మిహారెడ్డి, హయత్నగర్ కోర్టు జామధర్ ఇరుగు సుధాకర్ మరియు కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

# అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ రోజా దేవి రంగారావు

**కూకట్ పల్లి డిసెంబర్ 31 వెలుతురు:** శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని సప్తగిరి కాలనీ అయ్యప్ప స్వామి దేవాలయంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామివారి కృప, చల్లని చూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.




# సంపాదకీయం..

## కొత్త సంవత్సరంలో ప్రజల కోసం పనిచేయాలి !

కొత్త సంవత్సరంలో అధికార విపక్షాలు పరస్పర విమర్శలు మాని ఇక ప్రజల కోసం పనిచేయాలి. ప్రజలు లక్ష్యంగా సమస్యలపై పోరాడాలి. నిర్మాణాత్మక పాత్ర పోషించాలి. లేకుంటే ప్రజల్లో ఇరు పక్షాల పట్ల ఏహ్యాభావం ఏర్పడగలదు. ఇకపోతే రాజకీయంగా 2024 సంవత్సరం కాంగ్రెస్‌కు కలసి రాగా..ప్రధాని మోడీకి మత్రం హెచ్చరిక చేసింది. రెండు పర్యాయాలు అత్యధిక మెజార్టీతో గెలిచిన బిజెపి..మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం బాగా దెబ్బతిని మెజార్టీకి దూరంగా ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇదో హెచ్చరికగా గుర్తించాల్సిన మోడీ..అలా చేయడం లేదు. పాలనలో మార్పు కనిపించడం లేదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్దగా దృష్టి పెట్టడం లేదు. ఇదే ఏడాది కాంగ్రెస్ పార్టీకి కొద్దో గొప్పో కలిసొచ్చిందనే చెప్పాలి. ఎందుకంటే.. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకొంది. దీంతో లోక్‌సభలో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టారు. ఇక కేరళలోని వయనాడ్ లోక్ సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంకగాంధీ భారీ మెజార్టీతో గెలుపొందారు. దాంతో ఆమె సైతంపార్లమెంట్ సభ్యురాలిగా తొలిసారిగా లోక్ సభలో అడుగు పెట్టారు. ఇది ఓ రకంగా సోనియా కుటుంబానికి కలిసి వచ్చిన అంశంగా చెప్పుకోవాలి. వారికి పార్టీలో ఇక తిరుగులేదన్న విధంగా పరిస్థితి మారింది. అన్నా చెల్లెళ్లు లోక్‌సభలో, తల్లి సోనియా రాజ్యసభలో ఉన్నారు. 2004 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సారథ్యంలో మోదీ పాలన పగ్గాలు చేపట్టిన నాటి నుంచి వరుసగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో.. అంటే 2019లో సైతం కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకోలేదు. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం ఆ పార్టీ ఆ హోదాను దక్కించుకోవడమే కాకుండా.. ప్రియాంక సైతం ఎంపీగా గెలుపొందారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ.. తమ కుటుంబానికి కంచుకోట అయిన ఉత్తరప్రదేశ్‌లోని అమేథితోపాటు కేరళలోని వయనాడ్ నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. అయితే అమేథి నుంచి బీజేపీ అభ్యర్థిగా స్మృతీ ఇరానీ బరిలో నిలిచారు. దీంతో ఈ నియోజకవర్గం ప్రజలు ఆమెకు పట్టం కట్టారు. వయనాడ్ నుంచి రాహుల్ గెలుపొందారు. ఇక 2024 ఎన్నికల పోలింగ్ మొత్తం 7 దశల్లో జరిగింది. దీంతో వయనాడ్ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ గాంధీ నామినేషన్ వేశారు. తొలి దశలోనే ఈ నియోజకవర్గం పోలింగ్ జరిగింది. అనంతరం రాయబరేలి నుంచి సైతం పోటీ చేయాలని ఆయనపై పార్టీ ఒత్తిడి తీసుకు వచ్చింది. దీంతో ఆయన ఆ స్థానం నుంచి బరిలో దిగారు. ఇక ఎన్నికల ఫలితాల్లో ఆయన రెండు స్థానాల నుంచి విజయకేతనం ఎగుర వేశారు. అయితే ఈ రెండు స్థానాల్లో ఒక స్థానాన్ని ఆయన వదులుకోవాల్సి వచ్చింది. దీంతో రాహుల్ గాంధీ వయనాడ్ స్థానాన్ని వదులు కోవాగా, ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. దాంతో ఈ స్థానం నుంచి ప్రియాంక గాంధీని కాంగ్రెస్ పార్టీ బరిలో నిలిపింది. ఈ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. అలా ఆమె సైతం లోక్ సభలో అడుగు పెట్టారు. అదీకాక.. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాల్లో మాత్రమే పాల్గొనే ప్రియాంక గాంధీ ఇలా లోక్ సభలో అడుగు పెట్టేందుకు వయనాడ్ వేదికగా మారింది. లోక్ సభలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి మరో గొంతుక ప్రియాంక రూపంలో తోడు అయినట్లు అయింది. మొన్నటి శీతాకాల సమావేశాల్లో ఆమె గట్టిగానే నిలబడ్డారు. తన సత్తా చాటారు. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా పరాజయం పాలైన తర్వాత ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గురించి కాంగ్రెస్ తన ఆందోళనా స్వరాన్ని పెంచింది. ఎన్నికల సమగ్రతకు సంబంధించి చాలా అంశాలున్నాయి. వాటి పట్ల భారత ఎన్నికల సంఘం స్వచ్ఛంగా వుండాల్సిన అవసరముంది. ఇదే సమయంలో ఎన్నికల సంఘం తీరుపై సుప్రీంలో కేసు కూడా దాఖలు చేసింది. ఇ.వి.ఎం లను ఎలక్ట్రానిక్ ట్యాంపరింగ్ చేసే ముప్పు కొనసాగిందన్న వాదనతో కాంగ్రెస్ గొంతెత్తుతోంది. అది కూడా ఎంపిక చేసుకున్న అంశాలపైనే, అందులోనూ ఓడిపోయిన వాటిపైనే మాట్లాడుతోంది. ఇ.వి.ఎం లకు సంబంధించి అవకతవకల ముప్పు వుందని సూచించేలా పరోక్షంగా లేదా ముందుగానే ప్రోగ్రామింగ్ చేయడం ద్వారా ట్యాంపరింగ్ జరిగి వుంటుందన దానికి ఎలాంటి ఆధారాలు లేవని కాంగ్రెస్ నేతలే కొందరు బహిరంగంగా అభిప్రాయపడ్డారు. ఇద్దరు ప్రతిపక్ష నేతలు నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ కూడా ఈ ఆరోపణలతో తమకు సంబంధం లేదని అన్నారు. ఇ.వి.ఎం లలో చాలా కచ్చితంగా, తెలివిగా అవకతవకలకు పాల్పడ్డారని భావించేందుకు వీల్లేదు. ఎందుకంటే, కొన్ని రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించింది, మరికొన్ని రాష్ట్రాల్లో ఓడిపోయింది. కాబట్టి ఇక్కడ ఆ లాజిక్ పని చేయడం లేదు. ఇదంతా కాకపోయినా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజారిటీని సాధించలేకపోయింది. పైగా, ఈ ఫలితాలన్నీ మరీ ముఖ్యంగా హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ ఫలితాలు సామాజిక, రాజకీయ సమీకరణలు ఎలా పనిచేసినవో సరిగానే వివరించాయి. మహారాష్ట్రలో ఇవిఎంల ట్యాంపరింగ్‌పై సుప్రియా కూడా విభేదించారు. ఇలా జరిగివుంటే అందరం ఓడిపోయేవారమన్న భావనను వ్యక్త పరిచారు. అంతెందుకు ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే బిజెపి కేంద్రంలో భారీ మెజార్టీతో గెలిచేవారు. రాయబరేలీ, అమేథీ, వయనాడ్‌లలో కూడా బిజెపి గెలిచివుండేది. కాబట్టి ఈ విషయాల జోలికి ఇక పోకపోవడమే మంచిది. ఇవిఎంల గురించి గతంలో ఎన్నికల సంఘం పలుమార్లు వివరణ ఇచ్చింది. కాంగ్రెస్ ఈ విషయంలో అతిగా మాట్లాడడం మానుకోవాలి. ఎందుకంటే ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే కాంగ్రెస్ ఈ స్థాయికి వచ్చేది కాదు. అలాగే మోడీ కూడా భారీ మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే వారు. ఇకపోతే మోడీ కూడా ఎన్నికల ఫలితాలను బేరీజు వేసుకుని ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై దృష్టి పెట్టాలి. క్షుద్ర రాజకీయాలు మాని ప్రజా సంక్షేమంపై దృష్టి సారించకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. కాంగ్రెస్ కూడా ప్రజల సమస్యలు ఎజెండాగా నిర్మాణాత్మక విపక్ష పాత్రను పోషించాలి.

## 2024లో ప్రధాని మోదీ నేతృత్వంలో భారత పురోగతిపై

# ప్రపంచవ్యాప్తంగా ప్రశంసల వెల్లువ




భారత ఆర్థిక వ్యవస్థ పురోగామి పథంలో నిలవడమే కాకుండా.. పలు దేశాల నాయకులు, ఆర్థికవేత్తలు, అంతర్జాతీయ స్థాయి సంస్థల మన్ననలను పొందింది. దశాబ్ద కాలపు నిరంతర కృషి, వ్యూహాత్మక ప్రణాళిక, దూరదృష్టి కలిగిన నాయకత్వాల సమష్టి ఫలితమిది. దార్శనికతతో కూడిన ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో భారత్ అంతర్జాతీయ శక్తి కేంద్రంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. వృద్ధి చోదకంగా, సాంకేతిక ఆవిష్కర్తగా, సుస్థిరతలో అగ్రగామిగా భారత కీలక పాత్ర పోషిస్తున్న తీరుకు అంతర్జాతీయంగా గుర్తింపు పెరుగుతుండడాన్ని 2024లో చూశాం. అంతర్జాతీయ నిపుణులు, సంస్థలు దేశ విజయాలను ఎప్పటికప్పుడు ప్రశంసిస్తూ వచ్చాయి.
2024లో మాత్రమే కాదు.. కొన్నేళ్లుగా అంతర్జాతీయంగా ఈ విజయం ప్రతిబింబించింది. కొన్ని సంవత్సరాలుగా అనేకమంది వెల్లడించిన అభిప్రాయాల ద్వారా.. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలో శరవేగంగా పురోగతి సాధించడమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో అనుసరణీయంగా ఆయా రంగాల్లో భారత్ శరవేగంగా పురోగతి సాధించిందనీ, అంతర్జాతీయ స్థాయిలో వేగంగా తన మార్కెట్ ను విస్తరించుకున్నదనీ వ్యాఖ్యానించారు. భారత్ ను అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలపడంలో ప్రధానమంత్రి శ్రీ మోదీ అత్యంత చాకచక్యంగా వ్యవహరించారనీ, భారత్ ను సుస్థిర స్థానంలో నిలపడంలో ఆయన విశేషంగా కృషిచేశారనీ కొనియాడారు. ఆరోగ్య సంరక్షణతోపాటు ఇతర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో భారత్ రూపొందించిన డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాల నమూనా ఇతర దేశాలకూ అనుసరణీయమన్నారు. భారతదేశ భవిష్యత్తు మరింత ఆశాజనకంగా ఉందని బిల్ గేట్స్ చెప్పారు. డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాల కల్పనలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కృషిని ఆయన ప్రశంసించారు. 'చిప్ వార్' రచయిత క్రిస్ మిల్లర్ చైనాకు ధీటైన ప్రత్యామ్నాయంగా భారత్ ను పేర్కొన్నారు. వేగవంతమైన అభివృద్ధి కోసం సాంకేతిక పంథాలో పయనిస్తున్న భారత్ ను యూఎన్జీఏ అధ్యక్షుడు డెన్నిస్ ఫ్రాన్సిస్ ప్రశంసించారు.



రూపొందిందనడంలో భిన్నాభిప్రాయానికి తావులేదు. సుజుకి మోటార్స్ అధ్యక్షుడు తోషిహిరో సుజుకి, డబ్ల్యూఈఎఫ్ అధ్యక్షుడు బోర్గె బ్రెండె, మాస్టర్‌కార్డ్ అంతర్జాతీయ మార్కెట్ల అధ్యక్షుడు లింగ్ హై, సేల్స్ ఫోర్స్ సీఈవో మార్క్ బెనియోఫ్, గిట్ హబ్ సీఈవో థామస్ ధోమ్కే, జేపీ మోర్గాన్ సీఈవో జేమీ దిమన్, కాప్ష్ గ్రూప్ చైర్మన్-సీఈవో జార్జ్ కాప్ష్, ఎస్4 కేపిటల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మార్టిన్ సోరెల్, బిల్ అండ్ మెలిందా గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు క్రిస్టోఫర్ జె. ఎలియాస్ తదితరులు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ శక్తిమంతమైన నాయకత్వాన్ని ప్రశంసించారు. గత పదేళ్లుగా ప్రధానమంత్రి శ్రీ మోదీ శక్తిమంతమైన నాయకత్వం, నిరంతర సహకారం వల్ల గత పదేళ్లలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వం అంతర్జాతీయ స్థాయిలో శక్తిమంతమైన, అగ్రగామి ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్ ను నిలిపిందని వియత్నాం ప్రధానమంత్రి ఫామ్ మిన్ చిన్ అన్నారు. త్వరలోనే ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్న మూడు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్ ఎదుగుతుందని ఐఎంఎఫ్ డిప్యూటీ ఎండీ గీతా గోపీనాథ్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఆధార్ అన్నది ప్రపంచంలో అత్యంత ముఖ్యమైన సాంకేతిక వ్యవస్థ అని ఆర్థిక శాస్త్రంలో నోబెల్ విజేత పాల్ రోమర్ అన్నారు. ఇటీవలి సంవత్సరాల్లో యాపిల్ విశేషంగా ఆదాయాలను సాధించిన కొన్ని దేశాల్లో భారత్ ఒకటిగా నిలిచిందని యాపిల్ సీఈవో టిమ్ కుక్ అన్నారు. భారత సాంకేతిక సామర్థ్యాలను న్విదియా సీఈవో జెన్సెన్ హువాంగ్ ప్రశంసించారు. 2023లో ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచిందని డీపీ వరల్డ్ చైర్మన్ సుల్తాన్ అహ్మద్ బిన్ సులాయెమ్ అన్నారు. లక్షలాది మందిని పేదరికం నుంచి విముక్తులను చేయడంలో భారత్ లో సహకార సంఘాలు కీలక పాత్ర పోషించాయని భూటాన్ ప్రధానమంత్రి డాషో షెరింగ్ టోబ్గే ప్రశంసించారు.
భారత నేతృత్వంపై ప్రముఖుల వ్యాఖ్యలు
ప్రధానమంత్రిగా మూడోసారి శ్రీ నరేంద్ర మోదీ పదవీకాలం ఈ శతాబ్దానికి దిశా నిర్దేశం చేస్తుందనీ, ప్రపంచంలో అగ్రగామి ఆర్థిక వ్యతస్థగా ఎదిగే దిశగా భారత్ పయనిస్తోందని యూఎస్ఐఎస్పీఎఫ్ చైర్మన్ జాన్ చాంబర్స్ వ్యాఖ్యానించారు. ఏపీ మొల్లర్-మియర్స్క్ సీఈవో కీత్ స్వెండ్సెన్ మాట్లాడుతూ 2047 నాటికి వికసిత భారత్ ను సాధించే దార్శనికతపై ప్రధానమంత్రితో చర్చించే అవకాశం రావడాన్ని గౌరవంగా భావిస్తున్నాన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని 'నాయకులకు నాయకుడి'గా గయానా అధ్యక్షుడు ఇర్ఫాన్ అలీ అభివర్ణించారు.
ప్రపంచవ్యాప్తంగా భారత స్థానాన్ని సుస్థిరం చేయడానికి ఉద్దేశించిన మేకిన్ ఇండియా కార్యక్రమం తనను ఎంతో ఆకట్టుకుందని రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసించారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఉన్నతమైన వ్యక్తిత్వం గలవారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఆయన తనకు మంచి మిత్రుడని కూడా చెప్పారు. ప్రధానమంత్రి శ్రీ మోదీ నాయకత్వంలో 2047 నాటికి వికసిత భారత్ సాకారమవుతుందని వియత్నాం ప్రధానమంత్రి ఫామ్‌మిన్ చిన్హ్ విశ్వాసం వ్యక్తంచేశారు. భారత్-అమెరికా భాగస్వామ్యం గతంలో మరెన్నడూ లేనంతగా బలోపేతమైందని జో బిడెన్ పేర్కొన్నారు. అనేక అంశాలు భారత్ ను విశేష స్థానంలో నిలిపాయని బ్రిడ్జ్‌వాటర్ అసోసియేట్స్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ రే డాలియో అన్నారు. భారత్ ను అంతర్జాతీయ స్థాయిలో నిలపడంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వం కీలకమైనదనీ.. అంతర్జాతీయ భాగస్వామ్యాలను పెంపొందించడంతోపాటు దేశాన్ని ఉజ్వల భవిష్యత్తు దిశగా అది నడిపిస్తుందనీ - ప్రపంచవ్యాప్తంగా దేశాధినేతలతోపాటు సాంకేతిక నిపుణులు, వాణిజ్య అగ్రగాముల్లో స్పష్టమైన ఏకాభిప్రాయముంది.

# పెరుగుతున్న క్యాన్సర్ పేషెంట్లు

- ప్రభుత్వ పరంగా అందని సంపూర్ణ వైద్యం
- ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లలేక మృత్యువాత



**విజయవాడ,డిసెంబర్31 వెలుతురు:**
ఇటీవలి కాలంలో క్యాన్సర్ రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగు తుండడం కలవరపెడుతున్నది.అందులో చాలా మందికి పూర్తి స్థాయిలో వైద్యం అందక మృత్యువాత పడుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. వైద్య చికిత్స కోసం ఖర్చు భరించే స్థోమత లేకపోవడం.. ఇతర ప్రాంతాల్లోని ప్రభుత్వ దవాఖానలకు వెళ్లే పరిస్థితి లేకపోవడం నిరుపేద రోగుల ప్రాణాల మీదకు వస్తున్నది. ఈ నేపథ్యంలో క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయడం ముఖ్యం. క్యాన్సర్ కారకాలపైనా ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోక్యాన్సర్ రోగుల సంఖ్యం టేటా పెరుగుతున్నది. ప్రభుత్వ ప్రధాన దవాఖానతోపాటు వివిధ ప్రైవేట్ వైద్యశాలల్లో ఏటా చికిత్స పొందుతున్న రోగులను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతున్నది. గతంతో పోలిస్తే ఇప్పుడు క్యాన్సర్ ఆస్పత్రులు కిటకిటాడుతున్నాయి. అలాగే వ్యాధి ఎంతలా విస్తరిస్తున్నదో నివేదికలను బట్టి అర్థమవుతుంది. క్యాన్సర్ రోగుల సంఖ్య ఏటేటా పెరుగుతున్న క్రమంలో స్థానికంగా ప్రభుత్వ వైద్యం పూర్తి స్థాయిలో అందుబాటులో లేక నిరుపేద రోగులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. ప్రైవేట్ దవాఖానల్లో చికిత్స చేయించుకుంటే ఆర్థిక భారం తప్పడం లేదు. క్యాన్సర్ సోకిన నిరుపేదలైతే చికిత్స చేయించుకునే స్థోమత లేక, దూర ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ దవాఖానలకు వెళ్లలేక మృత్యువాత పడుతున్నారు. చికిత్స పొందుతున్న రోగుల్లో ఏటా వేలల్లో మరణాలు సంభవిస్తున్నట్టు వైద్యులు చెబుతున్నారు. క్యాన్సర్ మునుపటిలా ప్రాణాంతకం కాదని, మొదటి దశలో గుర్తించి సరైన వైద్యం చేయించుకుంటే నయమయ్యే అవకాశమున్నదని వైద్య నిపుణులు చెబుతున్నారు. వ్యాధిని ప్రాథమిక స్థాయిలో గుర్తించినప్పుడే ఇది సాధ్యమవుతుంది. ప్రభుత్వ దవాఖానలో పూర్తి స్థాయిలో వైద్యం అందించే పరిస్థితి లేక ప్రైవేట్ క్యాన్సర్ ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నారు. చాలా మంది అక్కడికి వెళ్లలేక వ్యాధిని నిర్లక్ష్యం చేస్తున్నట్లు తెలుస్తున్నది. ప్రైవేట్ దవాఖానల్లో వైద్యం చేయించుకునే స్థోమత లేక పోవడంతో మహిళలు చాలా మంది క్యాన్సర్ వ్యాధిని పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. మహిళల్లో ముఖ్యంగా బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, ఒరాల్ క్యాన్సర్ వంటి లక్షణాలు కనిపిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఇక పురుషుల్లోనూ స్కిన్, బోన్, గొంతు, స్టమక్, పెద్దపేగు వంటి క్యాన్సర్ లక్షణాలు కనిపిస్తున్నట్టు వైద్యులు చెబుతున్నారు. ఈ లక్షణాలు మహిళల్లోనూ ఎక్కువగానే ఉన్నట్లు తెలుస్తున్నది. క్యాన్సర్ చికిత్స అందించేందుకు వైద్య విధానంలో పలు సేవలు అందుబాటులోకి వచ్చాయి. ముఖ్యంగా క్యాన్సర్‌ను ఉన్న స్టేజీలోనే ఉంచే విధంగా పాటి కీమోథెరపీ, నయం చేసేందుకు ఇమ్యూనోథెరపీ పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. తక్షణమే జిల్లాకో క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ దవాఖానను ఏర్పాటు చేయాలని జిల్లా వాసులు కోరుతున్నారు. క్యాన్సర్ రోగులు పెరుగుతున్న నేపథ్యంలో సూపర్ స్పెషాలిటీ దవాఖాన ఏర్పాటుకు కేంద్రం కూడా ముందుకు రావాల్సి ఉంది. క్యాన్సర్‌కు పూర్తి స్థాయిలో ప్రభుత్వ వైద్యం అందిస్తే నిరుపేద రోగులపై ఆర్థిక భారం పడుకుండా ఉంటుంది.

## కుమ్మరి కుంట లో బతకమ్మ ఆడే స్థల ఏర్పాట్లు

- చురుకుగా సాగుతున్న పనులు



**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 31:**
తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బతుకమ్మ పండుగ కు కావాల్సిన స్థలం సేకరించి ను చేసి కుమ్మరి కుంట లో మహిళలకు బతకమ్మ ఆడే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ కళ్యం నవ జీవన్ రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా హయత్ నగర్ లో మహిళలకు కుమ్మరి కుంట వద్ద బతుకమ్మను నీటిలో వదలటానికి బతకమ్మ ఆడే విధంగా ఎలాంటీ అసౌకర్యం కలగకుండా స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి చోరువతో కుమ్మరి కుంట వద్ద నిర్మిస్తున్న మెట్ల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ పనులను మంగళ వారం నాడు ఆయన పరిశీలించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పనులు పూర్తి అయితే వచ్చే బతుకమ్మ పండుగకు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు,

## స్కాలర్ షిప్ దరఖాస్తులు జనవరి 30వరకు పొడగించాలి

- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 31:**
2024-2025 విద్యా సంవత్సరానికి సంభందించిన పోస్టు మెట్రిక్ విద్యార్థుల ఉపకార వేతనాలు, ఫీజు రీయంబర్స్మెంట్ పథకాల దరఖాస్తు ప్రక్రియ గడువు ఈ రోజుతో ముగుస్తుందని చాలా మంది విద్యార్థులు 30 శాతం పైగా విద్యార్థులు ఇంకా దరఖాస్తు చేసుకోలేదని వృత్తి విద్య కోర్సుల్లో ప్రవేశాల ప్రక్రియ ఇంకా కొనసాగుతుందని కనుక దరఖాస్తు పొడిగింపు పొడగుంపు పొడిగించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో అమెరికా దేశస్థుడు ప్రత్యేక పూజలు



**శంకర్‌పల్లి వెలుతురు డిసెంబర్ 31**
శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మంగళవారం అమెరికా దేశస్థుడు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ అర్చకులు ప్రమోద్ ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయకమిటీ సభ్యులు ఆయనను స్వామి వారి శేషవస్త్రంతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. స్వామి వారిని దర్శించుకోవడం ఎంతో అనుభూతినిచ్చిందన్నారు.

## డివిజన్ లో పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 31:**
మంగళవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్లోని బగ్గిఖానా లో జరుగుతున్న పైప్ లైన్ పనులను పరిశీలించి అధికారులతో మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో పూర్ణచందర్ జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ గౌతమి స్కూల్ లో క్యాలెండర్ విడుదల

**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 31:**



హయత్ నగర్ ఆకాశ నగర్ లోని గౌతమి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ వెంకటయ్య నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ విడుదలచేశారు, అదేవిధంగానూతన సంవత్సరం కేక్ ను కట్ చేయడం తో పాటు భారత్ దర్శన్ కల్చర్ ప్రోగ్రామ్స్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన సమాచారాన్ని స్టీల్ ఎగ్జిట్ కళ్ళకు కట్టినట్టుగా ప్రదర్శన ప్రదర్శించడం జరిగినది. ఆయా రాష్ట్రాలకు సంబంధించిన ఆచార వ్యవహారాలు,పిండి వంటలు,పండుగలు. పంటలు మొదలలైన వాటిని ఈ సందర్భంగా ప్రదర్శించారు ,చదువుతోపాటు విద్యార్థులకు ఆట పాటలతో మానసిక ఉల్లాసం తో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మూలంగా విద్యార్థులకు ముందు భవిష్యత్తులో అవగాహన ఏర్పడుతుందన్నారు, ఈ కార్యక్రమంలో స్కూల్ ఇంచార్జ్ పూజ ,కుంగ్ ఫు మాస్టర్ శివ గౌడ్,పీటీ శ్రీనివాస్ తో పాటు వేడుకల్లోఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# సుడాన్ బాబుకు పునర్జన్మనిచ్చిన నీలోఫర్ వైద్యులు



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 31:**
సుడాన్ దేశానికి చెందిన ఓ పసి బిడ్డకు హైదరాబాద్‌లోని నీలోఫర్ హాస్పిటల్ డాక్టర్లు పునర్జన్మను ప్రసాదించారు. అత్యంత విషమ పరిస్థితుల్లో ఉన్న బాబుకు ట్రీట్‌మెంట్ అందించి, రోగాన్ని పూర్తిగా నయం చేశారు. సుమారు నెల రోజుల పాటు నీలోఫర్‌లో పూర్తి ఉచితంగా వైద్యం అందించారు. సుడాన్ దేశానికి చెందిన దంపతులు ఐవీఎఫ్ ద్వారా బిడ్డను కనేందుకు ఏడాది క్రితం హైదరాబాద్‌కు వచ్చారు. ఇక్కడి ఓ కార్పొరేట్ హాస్పిటల్‌లో ఐవీఎఫ్ చేయించుకోగా, నెల రోజుల క్రితం మహిళ మగ పిల్లాడికి జన్మనిచ్చింది. బాబుకు పుట్టుకతోనే బ్లడ్ ఇన్ఫెక్షన్, బ్రెయిన్ ఇన్ఫెక్షన్ ఉన్నట్టుగా డాక్టర్లు గుర్తించారు. లంగ్స్‌లోనూ సమస్య ఉన్నట్టుగా తేల్చారు. బాబు పరిస్థితి విషమంగా ఉండడంతో 6 రోజుల పాటు ఐసీయూలో ఉంచి ట్రీట్‌మెంట్ అందించారు. సుడాన్ దంపతుల వద్ద డబ్బులు పూర్తిగా అయిపోవడంతో, బాబును నీలోఫర్‌కు రిఫర్ చేశారు. ఆ బాబును అడ్మిట్ చేసుకున్న నీలోఫర్ డాక్టర్లు, నెల రోజుల పాటు పూర్తి ఉచితంగా చికిత్స అందించారు. బాబు తల్లిదండ్రులకు భోజన వసతి ఏర్పాటు చేశారు. బాబు పూర్తిగా కోలుకోవడంతో, మంగళవారం డిశ్చార్జ్ చేశామని నియొనాటలజిస్ట్, డాక్టర్ స్వప్న తెలిపారు. తన బిడ్డకు బతికించిన డాక్టర్లకు సుడాన్ మహిళ (43 ఏండ్లు) కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు ఇప్పటికే 5 సార్లు అబార్షన్ అయిందని, ఎన్నో ఏండ్లు పిల్లల కోసం తపించామని ఆమె తెలిపారు. ఐవీఎఫ్ ద్వారా పిల్లల్ని కనే అవకాశం ఉందని తెలిసి హైదరాబాద్‌కు వచ్చామన్నారు. అయితే, డెలివరీ తర్వాత బాబు పరిస్థితి విషమించిందని, చావు బతుకుల్లో ఉన్న తన బిడ్డకు నీలోఫర్ వైద్యులు పునర్జన్మను ప్రసాదించారన్నారు. విషమ పరిస్థితిలో ఉన్న బాబుకు ట్రీట్‌మెంట్ అందించిన డాక్టర్ల బృందాన్ని, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవి కుమార్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఆర్‌వి. కర్ణన్ అభినందించారు.

## మన దేశం గొప్ప మేధావిని కోల్పోయింది





- మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటు
- తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ప్రధానిగా తెలంగాణ సమాజం ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటది
- గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా వెలుతురు డిసెంబర్ 31:**
భారత మాజీ ప్రధాని ప్రముఖ ఆర్థిక వేత్త కాంగ్రేస్ పార్టీ పెద్దలు దివంగత శ్రీ మన్మోహన్ సింగ్ గారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి మన దేశానికి ఆయన చేసిన సేవలు కొనియాడిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మరియు వైస్ చైర్మన్ సిహెచ్ బాస్కర చారి, మార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి, అంజయ్య, మేకం లక్ష్మి, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, నరసింహ, బండి మధుసూదన్ రావు, నవరాజ్, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్తా, ఇబ్రహీం తో పాటు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆర్.కె.కళా సాంస్కృతిక ఫౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ..

- కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో క్యాలెండర్ ను రూపొందించడం అభినందనీయం
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి....



**వెలుతురు, సిటీ కల్చరల్ :**
కళల్ని, కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో క్యాలెండర్ ను రూపొందించడం అభినందనీయ మని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆర్.కె.కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన 2025 సంవత్సర క్యాలెండర్ ను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆయన నివాసంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాస్త్రీయ కళారూపాలను ప్రోత్సహించడం భవిష్యత్ తరాలకు ఎంతో అవసర మని అన్నారు. భారతీయ సాంస్కృతి, సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేస్తున్న ఆర్కే కళా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.రంజిత్ (నాగేశ్వర్ రావు)ను అభినందించారు. ఈ సందర్భంగా కళాకారులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంస్థ ఫౌండర్ డాక్టర్ రంజిత్ కిషన్ రెడ్డికి క్యాలెండర్ లు అందజేసి, శాలువాతో సన్మానించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు విజయ్, హేమలత, విశ్వక్, వర్ణికలు తదితరులు పాల్గొన్నా రు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన శేరి సతీష్ రెడ్డి

**కూకట్ పల్లి డిసెంబర్ 31 వెలుతురు:**



కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, స్వచ్ఛంద సంస్థ నాయకులకు విద్యార్థులకు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 సంవత్సరంలో ప్రజలందరూ ఆర్థికంగా ఎదగాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజలు సంతోషం అదృష్టం శాంతి కలగాలని కోరుకున్నట్లు తెలిపారు.

# దైవ దర్శనం తోనే మానసిక ప్రశాంతత

- బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి

## ప్రతి వ్యక్తి ఆధ్యాత్మిక చింతన అ లవర్చుకోవాలి..





**రంగారెడ్డి జిల్లా వెలుతురు డిసెంబర్ 31:**
దైవ దర్శనం తోనే మనసు శుద్ధి చేయబడి మానసిక ప్రశాంతత లభిస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోలు గ్రామంలో కాసాని శేఖర్ గౌడ్ స్వామి పడి పూజ కార్యక్రమం మంగళవారం జరిగింది.

లింగం గురుస్వామి చేతుల మీదుగా అయ్యప్ప స్వామి మహా పడిపూజా కార్యక్రమం అంగరంగ వైభవం నిర్వహించారు. బీజేపీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, జిల్లా జనరల్ సెక్రెటరీ మిద్దె సుదర్శన్ రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాసాని వెంకటేష్ లతో కలిసి అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

పూజ అనంతరం స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సమస్యల మధ్య యాంత్రిక జీవితం గడుపుతున్న సగటు మనిషి దైవ దర్శనంతో ప్రశాంత లభిస్తుందని ప్రతి వ్యక్తి తన దైనందిన జీవితంలో ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని సూచించారు.

# గడువులోపు ఇండ్ల సర్వే పూర్తి చేయాలి

- కలెక్టర్ రాహుల్ రాజ్







**కొల్చారం, వెలుతురు న్యూస్ డిసెంబర్31:** ఇందిరమ్మ ఇండ్ల సర్వే గడువు లోపల పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మండల పరిధిలోని చిన్న ఘనపూర్ లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా వివరాలను నమోదు చేస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి మొబైల్ యాప్ లో సూచించిన ప్రకారం సంబంధిత డాక్యుమెంట్లను సేకరించి, అన్ని కాలం కరెక్ట్ గా నమోదు చేయాలని ఆదేశించారు. ఘనపూర్ లో సర్వే ఫోటో సరిగా తీసుకోకపోవడంతో కలెక్టర్ స్వయంగా ఫోటో తీసి ఇందిరమ్మ అప్ లో అప్లోడ్ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివరాలు సేకరించడంలో తొందర పడవద్దని, పొరపాట్లకు తావు లేకుండా సర్వేయర్లు ఇందిరమ్మ కమిటీల సహకారం తీసుకోవాలన్నారు. యాప్ కు సంబంధించి సాంకేతిక సమస్యలు ఎదురైతే జిల్లాస్థాయిలో ఈ డీఎం సందీప్ ను అడిగి సమస్యలు నివృత్తి చేసుకోవాలన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రజా పాలనలో లక్ష 91 వేల దరఖాస్తులు వచ్చాయని, సోమవారం నాటికి 72% శాతం సర్వే పూర్తయిందని, మిగతా 38 శాతం గడువులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే పూర్తయిన అనంతరం ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు సూపర్ చెక్ చేసిన తర్వాత ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండు విడుదల లో లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణవేణి, ఏపీవో మహిపాల్ రెడ్డి, సర్వేయర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పంటలపై రైతులకు అవగాహనా..

- భిక్షపతి, సహాయ వ్యవసాయ సంచాలకులు



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 31:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామంలో సాగు చేస్తున్న యాసంగి పంటలను స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు భిక్షపతి సందర్శించి సాయి జొన్న పంటలో కత్తెర పురుగు ను గమనించి దాని నివారణ కొరకు సమగ్ర సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఇసుక మరియు సున్నం సమ పాళ్ళలో కలిపి జొన్న సుడి లో పడే విధంగా వేయాలని అదే విధంగా తౌడు, బెల్లం, తయోడి కార్బ్ తో విషపు గుళికలు తయారు చేసుకొని సుడి లో పడేలా వేసుకోవాలని తెలిపారు. లేనిచో క్లోరంట్రినిపోల్ లేదా ఇమామెక్టిన్ బెంజొయెట్ పిచికారి చేయాలని తెలిపారు. తమకు గల కొద్ది పాటి పొలం లో మూడు నుంచి ఐదు రకాల పంటలు సాగు చేయడం జహీరాబాద్ ప్రాంత రైతులకే సొంతమని కొనియాడారు. ఒక పంటలో నష్టం కలిగిన ఇంకో పంట ద్వారా లాభాలు గడిస్తున్నారు అని తెలిపారు వాము పంటలో బూడిద తెగులును గమనించి దాని నివారణ కొరకు ఎక్స కోణాజోల్ పిచికారి చేయాలని తెలిపారు. ఇక్కడి రైతులు శనగ సాయి జొన్న కుసుమ చిరు శనగ అవిశ ఆవాలు కట్టే గోధుమ వంటి వైవిధ్య పంటలు సాగు చేస్తు మిగతా ప్రాంత రైతులకు దిక్సూచిగా నిలవడం విశేషం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ శాఖ ఏ డీ భిక్షపతి, మొగుడం పల్లి ఏ ఓ హస్నొద్దీన్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్, ప్రవీణ్, ఏ టీ ఏం అహ్మత్ పాషా, రైతులు కిష్టప్ప, కృష్ణ, సిద్దిరాం, రాములు స్వామిదాస్, సంగారెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సద్గురు శ్రీ కొంకణం దాస్ మహారాజ్ ని మాజీ జడ్పీటీసీ రాథోడ్ లక్ష్మి బాయి రవీందర్ నాయక్



**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 31 :** నారాయణఖేడ్ మండలంలోని మంగళవారం రోజున తుర్కపల్లి గ్రామంలో సద్గురు శ్రీ వర కొంకణం దాస్ మహారాజ్ పండుగ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ రాథోడ్ లక్ష్మి బాయి ఈవీందర్ నాయక్,మాజీ ఎంపీటీసీ దత్తుగౌడ్, బిఆరెస్పి నియోజకవర్గం అధ్యక్షులు తుర్కపల్లి అంజగౌడ్, కుర్మా సంఘము నియోజకవర్గం ఉప అధ్యక్షులు మల్గొండ, సతీష్ దేశముక్ కాంతరెడ్డి,ఉప్పరి వెంకన్న, పాల్వంచ శ్రీనివాస్, కుమ్మరి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులో చోరికి వెళ్లి పట్టుబడ్డ దొంగ...



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 31:** సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం దిగ్వాల్ గ్రామంలో ని ఎస్ బి ఐ బ్యాంకు దోపిడీకి ప్రయత్నించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆన్లైన్ గేమ్ లలో బెట్టింగ్ లు ఆడి 3 లక్షల రూపాయల మేర పోగొట్టుకున్న వ్యక్తి బ్యాంకులో ఈ దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తోంది. దిగ్వాల్ గ్రామంలోని, 65వ నెంబర్ జాతీయ రహదారి పక్కన అద్దె భవనంలో ఉన్న ఎస్ బి ఐ బ్యాంకులోకి ఓ దుండగుడు ముసుగు వేసుకొని, తన వెంట తెచ్చుకున్న గడ్డ పారతో బ్యాంకు డోర్, జాలిని పగులగొట్టి లోపలికి ప్రవేశించాడు. దుండగుడు మేనేజర్ గదిలోకి వెళ్లి అక్కడి సీసీ కెమెరా ల వైర్ లు కట్ చేయడంతో, బ్యాంకు అలారం మోగగా, అదే భవనం లోని పై అంతస్థులో కొనసాగుతున్న మహాత్మ జ్యోతి బా పూలే గురుకుల పాఠశాల వాచ్ మెన్, అనుమానంతో బ్యాంకులో ఎవరో దుండగుడు ఉన్నాడని అనుమానంతో బ్యాంకు బయట నుండి గడి వేసి, పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు అక్కడికి చేరుకుని దుండగుడిని అదుపులోకి తీసుకున్నారు. అయితే బ్యాంకు అధికారులు వారి ఉన్నతధికారులను సంప్రదించి ఆలస్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రూ. 16.23 లక్షల విలువ అల్ప్రోజోలం పట్టి వేత

- రూ. 40 లక్షల కారు స్వాధీనం, ఇద్దరు నిందితుల అరెస్టు
- మెదక్ అసిస్టెంట్ కమిషనర్ జి . శ్రీనివాసరెడ్డి వెల్లడి...





**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 31:** నిషేదిత ఎన్డీపీఎస్ డ్రగ్స్గా పిలువబడే అల్ప్రోజోలం టాబ్లెట్స్, కోడినెట్ సిరప్ బాటిళ్లను సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే....కర్ణాటక నుంచి హైదరాబాద్కు వస్తున్న రూ. 40 లక్షల ఖరీద్కైన కారులో అల్ప్రోజోలం టాబ్లెట్స్ , కోడినెట్ సిరప్ బాటిళ్లను తీసుకొని వస్తున్నారనే సమాచారం మేరకు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మాడగి ఆర్టీఏ చెక్పోస్టు వద్ద ఆహనాల తనిఖీల్లో భాగంగా కారును నిలిపి తనిఖీలు చేస్తు ఉండగా అందులో అల్ప్రోజోలం రూ.15.95 లక్షల విలువ చేసే 7500 ఆల్ప్రోజోలం టాబ్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. టాబ్లెట్లతోపాటు రూ. 28 వేల విలువ చేసే 150 నిషేదిత కోడినేట్ సిరప్ బాటిళ్లను స్వాధీనం చేసకున్నారు. వీటితోపాటు రూ.40 లక్షల విలువ చేసే కారును కూడ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో కారు ఆల్ప్రోజోలం టాబ్లెట్లను తీసుక వస్తున్న ఎండీ అస్లమ్ , ఎండీ అలీమ్ఖాన్ లను అరెస్టు చేశారు. కర్ణాటక నుంచి ఆల్ప్రోజోలం టాబ్లెట్లను తీసుకొని వచ్చి మసాబ్ట్యాంక్ ప్రాంతంలోని అనుమతి లేని షాద్ మెడికల్ షాపులో అమ్మకాలు జరుపుతుంటారు. నిషేది ఆల్ప్రోజోలం టాబ్లెట్లను డ్రగ్ ఇన్స్పెక్టర్లతో పరీక్షలు చేయించి వారి నిర్ధారణ అనంతరం కేసులు నమోదు చేసినట్లు మెదక్ అసిస్టేంట్ కమిషనర్ జి . శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆల్ప్రోజోలం టాబ్లెట్లను పట్టుకున్న టీమ్లో సీఐ సిహెచ్ చంద్రశేఖర్, ఎస్సై బి.యాదయ్య, కానిస్టేబుళ్లు కెఏ.సతీష్, జె. రామారావు నాయక్, ప్రహ్లద్రెడ్డి, డి. వివేక్, ఖరీప్లు ఉన్నారు. ఆల్ప్రోజోలం టాబ్లెట్లను పట్టుకున్న ఎక్సైజ్ అధికారులను, సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ డ్కెరెక్టర్ వి.బి.కమలాసన్రెడ్డి, మెదక్ డిప్యూటి కమిషనర్ హరికిషన్, అసిస్టేంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి అభినందించారు.

## బ్యాంకులో చోరికి యత్నించిన వ్యక్తి రిమాండ్ కు తరలింపు...

కోహిర్ ఎస్ ఐ సతీష్ వెల్లడి...



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 31:** సంగారెడ్డి జిల్లా కోహిర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దిగ్వాల్ గ్రామంలోని స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా బ్యాంకులో దోపిడీకి ప్రయత్నించిన సంఘటనలో పట్టుబడిన వ్యక్తిని రిమాండ్ కు తరలించడం జరిగిందని కోహిర్ ఎస్ ఐ సతీష్ తెలిపారు. వారు నిందితునికి సంబందించిన వెల్లడించిన పూర్తి వివరాల ప్రకారం....మొగుడంపల్లి మండలం, జంగర్ బోడి తండా కుచెందిన తుమకుంట జైపాల్ ఏ జయరాజ్ తండ్రి నారాయణ, వయసు 29 సంవత్సరాలు, తేదీ 29. 12.2024 నాడు రాత్రి సమయంలో దిగ్వాల్లోని స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా బ్యాంకులో దొంగతనానికి పాల్పడుతూ పట్టుబట్టాడని తెలిపారు. బ్యాంకు మేనేజర్ శివ ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితునికి రిమాండ్ కు తరలించడం జరిగిందని వారు తెలిపారు.



# శ్రీ రామోజు వెంకటేశ్వర్లు గారి పదవి విరమణ మహోత్సవంలో పాల్గొన్న అయితగోని లాల్ బహదూర్ గౌడ్



**మునుగోడు వెలుతురు డిసెంబర్ 31:**
కొరటికల్ గ్రామపంచాయతీ సెక్రెటరీ శ్రీ రామోజు వెంకటేశ్వర్లు గారి పదవి విరమణ మహోత్సవంలో మాట్లాడుతున్న న్యాయవాది బార్ అసోసియేషన్ మాజీ వైస్ ప్రెసిడెంట్ అయితగోని లాల్ బహదూర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 31**
సూర్యాపేట గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూర్యాపేట జిల్లా సూర్యపేట మండలం ఇమాంపేట గురుకుల పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ (జిల్లా కోఆర్డినేటర్) సిహెచ్. పద్మ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో 2025u2026 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశాలకు గానురాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు లక్ష్యంతో ఎస్సీ,ఎస్టీ,బీసీ,జనరల్ కేటగిరీలలో గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఆసక్తిగల విద్యార్థులు డిసెంబర్ 21వ తేదీ నుండి ఫిబ్రవరి ఒకటవ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. 2024u25వ విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉమ్మడి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులుగా తెలిపారు. 4వ తరగతి చదువుతున్నట్లుగా ధ్రువీకరణ పత్రం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. 2025 ఫిబ్రవరి 23న గురుకుల విద్యాసంస్థల్లో 5వ తరగతి ప్రవేశాలకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని వెల్లడించారు. విద్యార్థులు దరఖాస్తులను http:/tgcet . cgg.gov.in వెబ్సైట్లో సమర్పించాలని సూచించారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పూర్తి వివరాలకు ఇమాంపేట గురుకుల పాఠశాల కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.

# విద్యార్థులు చదువు తో పాటు క్రీడలలో రాణించాలి

- ప్రతిరోజు గ్రౌండ్ నందు ప్రాక్టీసు చేస్తే క్రీడలలో నైపుణ్యం సాధిస్తారు
- ఇమాంపేట మోడల్ స్కూల్ గ్రౌండ్ ను ప్రారంభించిన స్ప్రెడ్ ఇండియా చైర్మన్ పటేల్ శ్రీధర్ రెడ్డి



**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 31**
విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని స్ప్రెడ్ ఇండియా చైర్మన్ పటేల్ శ్రీధర్ రెడ్డి అన్నారు. ఇమాంపేట మోడల్ స్కూల్ నందు పాఠశాల విద్యార్థుల సౌకర్యం కోసం ఆటస్థలాన్ని ఆయన స్వంత ఖర్చులతో బాగు చేయించారు. ఆట స్థలంలో వున్న బండరాళ్లను తొలగించి విద్యార్థులకు గ్రౌండ్ ను ఏర్పాటు చేశారు. మంగళవారం మోడల్ స్కూల్ గ్రౌండ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రెండు క్రీడలను ఎంపిక చేసుకుని ప్రతిరోజూ ప్రాక్టీసు చేయాలని,వారు జిల్లా స్థాయి పోటీలలో విజయం సాధించాలని అన్నారు. పాఠశాలలో జిల్లా స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తో మాట్లాడి తనవంతు కృషి చేస్తానని అన్నారు. పాఠశాల అభివృద్ధి కి ఎల్లప్పుడూ తనవంతు సహాయసహకారాలు అందిస్తానని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తమకు నచ్చిన రంగంలో స్థిరపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సువెన్ ఫార్మా కంపనీ సహకారంతో విద్యార్థులకు క్రీడా వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమం లో సువెన్ ఫార్మా ప్రతినిధులు సైదులు, జీవన్, ప్రిన్సిపాల్ రమేష్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంచం అంజయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**బిక్కవోలు,డిసెంబర్31( వెలుతురు):**
నూతనంగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను 15 మంది లబ్దిదారులకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక పెన్షన్ ద్వారా అందరికీ ఒకరోజు ముందుగానే పెన్షన్లు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండలం ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా గుత్తా అమిత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

- కండరాల క్షణీత బాధితులకు అలాగే, శ్రీ యాదాద్రి ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**సంస్థాన్ నారాయణపురం వెలుతురు డిసెంబర్ 31:**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో గుత్తా వెంకట్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తెలంగాణ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి జన్మదిన వేడుకలను



మండలంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు, అనంతరం కండర క్షీణిత బాధితులకు అలాగే పుట్టపాక లో ఉన్న శ్రీ యాదాద్రి ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి వృద్ధులు కండరక్షణ బాధితులకు ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు, గుత్తా అమిత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు, ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని మానసిక వికలాంగులు వృద్ధులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో గుత్తా యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు,ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు,గుత్తా అమిత్ రెడ్డి అభిమానులు గూదే లింగస్వామి, జనపాల స్వామి, చిలివేరు రమేష్, కోడూరి కుమార్, జోకు చిరంజీవి, మేకల పరమేష్, శ్రీ యాదాద్రి ఆశ్రమం వ్యవస్థాపకులు వర్గాల చంద్రశేఖర్ సివిఆర్ డిజిబిలిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు కత్తుల బాలు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగవిరమణ పొందిన ఎస్సై కుశలవ

- కుశలవ దంపతులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్
- 40 సంవత్సరాలు పోలీసు శాఖలో సేవలు అందించడం అభినందనీయం.
- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 31**
సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై కుశలవ మంగళవారం ఉద్యోగవిరమణ పొందినారు. ఉద్యోగవిరమణ అనేది ప్రతి ఉద్యోగికి సహజం అని అన్నారు. ఈ సందర్భంగా కుశలవ ని, వారి కుటుంబ సభ్యుల, స్నేహితుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యలయంలో ఎస్పి సన్మానించారు. కషలవ కి, వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ పోలీసు డిపార్ట్మెంట్ నందు 40 సం.రాల 5 నెలల పాటు సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయం అని, అభినందనీయం అని వారి సేవలను ఎస్పి అభినందించారు. విధులు నిర్వహణలో ఉన్న నుభవాన్ని కొత్తగా విధుల్లో చేసిన వారికి




అవసరానికి అందించటానికి అందుబాటులో ఉండాలని అధికారులు కోరారు. ఈ ఉద్యోవిరమణ అనంతరము వారి కుటుంబ సభ్యుల అందరితో సుఖ సంతోషలతో గడపాలని అని, ప్రజా సేవలో పాల్గొనాలని కోరుకుంటున్నాము అని తెలిపినారు. అధికారులు, తోటి ఉద్యోగులు, స్నేహితులు బంధువులు మాట్లాడుతూ విధులలో అంకితభావంతో, బాధ్యతతో పని చేసేవారనీ, కష్టపడే తత్వం కలవారని, అధికారులకు, క్రిందిస్థాయి సిబ్బందికి సలహాలు సూచనలు ఇస్తూ పోలీస్ శాఖలో విలువైన సేవలు అందించాలని కొనియాడారు. రిటైర్డ్ ఎస్సై కుశలవ కు పుట్టినరోజు శుభాకంక్షలు తెలిపిన పోలీసు అధికారులు. ఉద్యోగవిరమణ రోజు తన పుట్టినరోజు కావడంతో ఎస్ఐ కుశలవ తో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పి, అదనపు ఎస్పి లు, డి.ఎస్.పి లు, పోలీసు సిబ్బంది.అనంతరం ఉద్యోగ విరమణ పొందిన ఎస్సై కుశలవ మాట్లాడుతూ తోటి ఉద్యోగుల, ఉన్నతాధికారుల సహకారంతో, కుటుంబ సభ్యులు, స్నేహితుల సహకారంతో విలువైన పోలీస్ సేవలను అందించానని బావోద్యోగానికి గురైయ్యారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పి నాగేశ్వరరావు, సూర్యాపేట డివిజన్ డీఎస్పీ రవి, ఏఆర్ డిఎస్పి నరసింహ చారి, ఏవో మంజు భార్గవి, సిఐ లు రాజశేఖర్, వీర రాఘవులు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, పోలీసు సంక్షేమ సంఘం సెక్రెటరీ వెంకన్న, రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం వారు కృష్ణారెడ్డి, రంగా రెడ్డి, అబ్దుల్లా, గాలి శ్రీను, కుటుంభం సభ్యులు పాల్గొన్నారు.



## ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిల్డింగ్ పెయింటింగ్ సంఘాల జేఏసీ చైర్మన్ గా చాడ ఆనంద్....



**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 31:**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిల్డింగ్ పెయింటింగ్ సంఘాల జేఏసీ చైర్మన్ గా చాడ ఆనంద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిల్డింగ్ పెయింటింగ్ సంఘాల (జె ఎ సి)నూతన కార్యవర్గమును కరీంనగర్ సర్కస్ గ్రౌండ్ లో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రస్తుత జగిత్యాల జిల్లా, సిరిసిల్ల జిల్లా, పెద్దపల్లి జిల్లా, కరీంనగర్ జిల్లా, లతో పాటు హుస్నాబాద్ జోన్ ల నుండి బారి సంఖ్యలో సమావేశానికి హాజరైన బిల్డింగ్ పెయింటర్ల ఆమోదంతో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఏర్పాటయింది . జేఏసీ చైర్మన్ గా చాడ ఆనంద్,అధ్యక్షులుగా అంబాల ప్రభాకర్ ,ప్రధాన కార్యదర్శి గా బషీరొద్దిన్(యూసుఫ్), కోశాధికారిగా గౌస్(బబ్లూ), గౌరవ సలహాదారులుగా నాతరి ప్రకాష్, ఎండి మొబిన్ ,ముల్కల భాస్కర్, ముఖ్యసలహాదారులుగా దొమ్మటి రామకృష్ణ , చిలుకల అంజన్న, ఎస్.కె మౌలానా, బొల్లం మల్లేశం, సిరిసిల్ల జిల్లా ఇంచార్జి, బండి శివ, జగిత్యాల జిల్లా ఇంచార్జి పూదరి మల్లేశం , పెద్దపల్లి జిల్లా ఇంచార్జి అప్సత్., కరీంనగర్ జిల్లా ఇంచార్జి దుర్గం స్వామి, మానకొండూర్ నియోజక వర్గం ఇంచార్జి గన్నారం రమేష్, పంచాయతీ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, కిరణ్ తివారి, ఎండి సలీమ్, ఉపాధ్యక్షులుగా సుంకాపాక గంగయ్య, గడిపె తిరుపతి రాసూరి శేఖర్, ఎండి హైమత్ ఫాషా,ఉపకోశాధికారి సాభీర్,సహాయకార్యదర్శులు కందూరి సత్యలింగం తదితరులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిల్డింగ్ పెయింటింగ్ సంఘాల జేఏసీ నూతన కమిటి బాధ్యులుగా ఎన్నికయ్యారు .

## ఎపిలో పలువురు ఐఎఎస్‌లకు పదోన్నతులు


- **సురేష్‌కుమార్, సాల్మన్ ఆరోక్యరాజ్‌లకు ముఖ్య కార్యదర్శి హోదా**

**అమరావతి,డిసెంబర్31( వెలుతురు):**
సీనియర్ ఐఏఎస్ అధికారులు సురేష్‌కుమార్, సాల్మన్ ఆరోక్యరాజ్‌లకు పదోన్నతి కల్పిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2000 బ్యాచ్‌కి చెందిన ఈ ఇద్దరు అధికారులకు ముఖ్య కార్యదర్శి హోదా కల్పిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన శాఖ ముఖ్యకార్యదర్శిగా సురేష్ కుమార్‌ను రీడిజిగ్నేట్ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. సాల్మన్ ఆరోక్యరాజ్ ప్రస్తుతం డిప్యుటేషన్‌పై కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారు. 2009 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారులు కార్తికేయ మిశ్రా, వీరపాండ్యన్, సీహెచ్ శ్రీధర్‌లకు కార్యదర్శి హోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం సీఎంవోలో సహాయ కార్యదర్శిగా ఉన్న కార్తికేయ మిశ్రాకు అక్కడే సీఎంవో కార్యదర్శిగా పదోన్నతి కల్పించారు. వీరపాండ్యన్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సీఈవోగా కొనసాగనున్నారు. కడప జిల్లా కలెక్టర్‌గానే శ్రీధర్‌ను కొనసాగిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. ఐపీఎస్ అధికారులు విక్రాంత్ పాటిల్, సిద్దార్థ్ కౌశల్‌కు పదోన్నతి కల్పించారు.

## కొత్త సంవత్సరం సమీపిస్తున్న వేళ

- **ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణి దాడులు**

**కీవ్,డిసెంబర్31( వెలుతురు):**



ఉక్రెయిన్‌పై రష్యా దాడుల ఉధృతి కొనసాగుతోంది. కొత్త సంవత్సరం సమీపిస్తున్న వేళ ఉక్రెయిన్‌పై భారీస్థాయిలో బాలిస్టిక్ క్షిపణులతో రష్యా మరోసారి విరుచుకుపడింది. కీవ్‌తో పాటు మరికొన్ని ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని రష్యా భారీగా క్షిపణులు, డ్రోన్‌లను ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వైమానిక దళ అధికారులు పేర్కొన్నారు. ఈ దాడుల్లో షోస్కా నగరానికి సమీపంలో ఉన్న పలు నివాస భవనాలు, పాఠశాలలు, వైద్యసదుపాయాలు దెబ్బతిన్నాయని వెల్లడించారు. కాగా రష్యా దాడుల్లో తమ దేశంలోని దాదాపు సగం మౌలిక సదుపాయాలు నాశనమయినట్లు అధికారులు పేర్కొన్నారు. పలు పాశ్చాత్య మిత్రదేశాలు తమకు వాయు రక్షణ వ్యవస్థలను అందించాయని తెలిపారు. వాటి సహాయంతో రష్యా డ్రోన్లను ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. కాగా ఉక్రెయిన్ ప్రయోగించిన 68 డ్రోన్లను మంగళవారం తెల్లవారుజామున కూల్చివేసినట్లు రష్యా అధికారులు పేర్కొన్నారు. డ్రోన్ శకలాలు చమురు డిపో భూభాగంలో పడడంతో మంటలు చెలరేగాయని అన్నారు. రష్యా గత కొన్ని నెలలుగా ఉక్రెయిన్‌లోని మౌలికసదుపాయాలపై భారీ దాడులు చేస్తోంది. క్రిస్మస్ పర్వదినాన కూడా ఉక్రెయిన్‌లోని పలు విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని పుతిన్ సేనలు విరుచుకుపడ్డాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు.

## మండలి సమావేశం జరపకపోవడం బాధాకరం

- **సిఎం రేవంత్ రెడ్డికి మధుసూధనాచారి లేఖ**

**హైదరాబాద్,డిసెంబర్31( వెలుతురు):**



దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపే క్రమంలో మండలి సమావేశం ఏర్పాటు చేయకపోవడం విచారకరమని తెలుపుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి బహిరంగ లేఖ రాశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపేందుకు శాసన మండలిని సమావేశపరచక పోవడం భాధాకరమని మధుసూదనాచారి తన లేఖలో పేర్కొన్నారు. పెద్దల సభకు సుదీర్ఘ కాలం పని చేసిన మన్మోహన్ సింగ్‌కు రాష్ట్రంలోని పెద్దల సభ సంతాపం తెలిపితే సముచితంగా ఉండేదని ఆయన తెలిపారు. ఇది తన అభిప్రాయం కాదు శాసనమండలి హృదయ వేదన అని మధుసూదనాచారి పేర్కొన్నారు. శాసన మండలిని చిన్న చూపు చూడటం తగదు. భవిష్యత్‌లో ఇలాంటి తప్పులు పునరావృతం కాకూడదు అని రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మధుసూదనాచారి సూచించారు.

# పేదలకు నాణ్యమైన విద్య అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- **పేదల ప్రభుత్వం వచ్చాకే విద్యార్థులకి 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంపు....**
- **తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలకి 20 లక్షలు.......**
- **విద్యార్థులకి, తల్లిదండ్రులకి,ఉపాధ్యాయులకి నూతన సంవత్సర శుభాకాంక్షలు......**
- **నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి.**



**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 31**
పేదలకు నాణ్యమైన విద్యను అందించటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ దగ్గర్లో గల మిట్స్ కాలేజీ లో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 10 ఏళ్ల పాలనలో సంక్షేమ విద్యార్థుల మెస్ చార్జీలకు ఒక్క రూపాయి పెంచలేదు కానీ ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం రాగానే 40 శాతం మెస్ చార్జీలు, 200 కాస్మోటిక్ చార్జీలు పెంచామని, దీనివల్ల 600 కోట్లు ప్రభుత్వం పై భారం పడిన 4 లక్షల మంది పేద విద్యార్థులకి లబ్ది చేకూరుతుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల పిల్లలు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ లో వసతులు కల్పిస్తున్నామని అన్నారు. తదుపరి మంత్రి, కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేసుకుంటూ పలువురు విద్యార్థులతో, తల్లిదండ్రులతో ముఖాముఖీ నిర్వహించారు. మాధవరాయిని గూడెం కి చెందిన 10 వ తరగతి విద్యార్థి భరత్ చంద్ర తండ్రి వీరస్వామి ని పాఠశాలలో చదువు ఎలా చెప్తున్నారని , భోజనం ఎలా పెడుతున్నారని, కుటుంబ సంక్షేమ విషయాలు అడిగి తెలుసుకున్నారు. కోదాడకి చెందిన 10 వ తరగతి విద్యార్థి దిలీప్ ని బాగా ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు అర్థం అవుతున్నాయా లేదా అని, యూనిఫారం లు ఇచ్చారా అనిఅలాగే ఏమేమి ఆటలు ఆడుతావని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లితండ్రులు మంత్రి తో మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చాక విద్యా పై అధిక ప్రాధాన్యత ఇస్తునందుకు,మెస్ అలాగే కాస్మోటిక్ చార్జీలు పెంచినందుకు ధన్యవాదములు తెలిపారు. కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల పిల్లలే తన పిల్లలు అని మీకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పటానికే ఇక్కడికి వచ్చానని మంత్రి తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులందరిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి భోదించాలని అలాగే విద్యార్థులు ఈ అవకాశం ను ఉపయోగించుకొని మంచిగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోని తల్లి దండ్రుల కోరికలను నెరవేర్చాలని అన్నారు. ఈ పాఠశాల బెంచీలు, కుర్చీలు, బెడ్స్ కొరకు 10 లక్షలు, విద్యార్థులు నీట్, ఐ ఐ టి పరీక్షలకి సిద్ధం కావటానికి పుస్తకాల కొరకు 5 లక్షలు అలాగే కోదాడ – హుజూర్ నగర్ రోడ్డు నుండి పాఠశాల వరకు రోడ్డు కొరకు 5 లక్షలు అలాగే విద్యార్థులు ఆడుకొనుటకు ఆట వస్తువుల్లీ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ శ్రీనివాసులు, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి తండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ సౌత్ జోన్ బిజెపి పోలింగ్ బూత్ కమిటీ ఎన్నిక....



**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 31:**
భారతీయ జనతా పార్టీ సంఘటన పర్వ్ -2024లో భాగంగా కరీంనగర్ సౌత్ జోన్ పరిధిలోని 11, 12 , 32 డివిజన్లకు చెందిన పోలింగ్ బూత్ లకు ఎన్నికల సమావేశాన్ని నిర్వహించి, నూతన కమిటీలకు అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
32 డివిజన్ లోని 285 పోలింగ్ బూత్ అధ్యక్షునిగా సౌడోజ్ అభిలాష్,286 కి మాషం వెంకటేశం,287 కి జెట్టి సంతోష్, 322 కిఅల్లి ప్రశాంత్ , 323 కి నాంపల్లి వెంకటేష్, 324 శ్రీనివాస్, లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 11వ,12వ డివిజన్ లోని ఆరు బూత్ కమిటీలకు ఏకగ్రీవంగా అధ్యక్షులను ఎన్నుకున్నారు. 291 పోలింగ్ బూత్ అధ్యక్షునిగా కోమటిపల్లి అరుణ్, 292 కి గంకిడి శ్రీకాంత్ రెడ్డి,





293 కి బొడ్ల శ్రవణ్ కుమార్ ,
294 కి పిట్టల సుమంత్,
295. కి నాంపల్లి రమేష్ ,
296 కి వంగ సంపత్ పటేల్ లు ఏకగ్రీవ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. సౌత్ జోన్ కన్వీనర్ నాంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల సమావేశం లోఎన్నికల అధికారి సింగిరెడ్డి కృష్ణారెడ్డి , కళ్లెం వాసుదేవ రెడ్డి, టౌన్ టూ కోఆర్డినేటర్ గుంజేటి శివకుమార్ కన్వీనర్ అడిచెర్ల రాజు , రాష్ట్ర యువమోర్చా అధికార ప్రతినిధి బండారి గాయత్రి , రామకృష్ణారెడ్డి, నాగేవల్లి భాస్కర్, బైరి శ్రీనివాస్ , కాల్వ పూర్ణచందర్ రెడ్డి , గున్నాల కన్నాంబ , నల్లాల ఓదెలు, చిలక నరసప్ప, , పురం హరి, తిప్పారపు శ్రీనివాస్ , విజయ్, దేవసాని వేణు, దాడి శంకర్, ఓంకారం రఘు, మరియు బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు. .

## సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనది

- ఎంఎల్ సి ఏ వి ఎన్ రెడ్డి



**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 31:**
రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2 సంవత్సరాలు 34 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఎందరో విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలువేసిన దండు బాల్ రెడ్డి భౌతిక శాస్త్రం (ఎస్ ఏ)ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సభలో ముఖ్య అతిథులుగా ఎంఎల్సీ ఏవీఎన్ రెడ్డి ఎక్స్ -ఎంఎల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి లు పాల్గొన్నారు , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనదని, విద్యాభివృద్ధి కోసం దండు బాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు, ఉపాధ్యాయ వృత్తి ఉన్నత విలువలతో కూడినదని, ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఎందరో విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసిన దండు బాల్ రెడ్డి సేవలు ఎన్నటికీ మరువలేనివని వారు తెలిపారు. ముఖ్యంగా గత రెండు సంవత్సరాలుగా హయత్ నగర్ విద్యార్థిని విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించినందుకు వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బాల్ రెడ్డి ని ఘనంగా శాలువాతో సత్కరించారు ,ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నవ జీవన్ రెడ్డి,పాఠశాల డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ నక్క దర్శన్ ,బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ ,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఇందిరా, మరియు ఇంచార్జ్ బి . శ్రీనివాస్ , కే. శ్రీనివాస్ ,శాంత దేవి , సులోచన , శ్రీ దేవి , విజయనిర్మల , గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కొడాలి నాని అనుచరుడు కాళీ అరెస్ట్?

- **అసోంలో ఉండగా పట్టుకున్నట్లు సమాచారం**

**గుడివాడ,డిసెంబర్31( వెలుతురు):**
మాజీ మంత్రి కొడాలి నాని ప్రధాన అనుచరుడు, కృష్ణా జిల్లా వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీని గుడివాడ పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం. అతడు ఈశాన్య రాష్ట్రమైన అస్సాం వెళ్లి అక్కడ చేపల వ్యాపారం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే కాళీ కదలికలపై నిఘా ఏర్పాటు చేసి మంగళవారం అరెస్ట్ చేసినట్లు తెలిసింది. దీన్ని పోలీసులు ధ్రువీకరించాల్సి ఉంది. త్వరలో నిందితుడిని గుడివాడ తీసుకొచ్చి కోర్టులో హాజరుపరిచే అవకాశముంది. వైకాపా హయాంలో గుడివాడ తెదేపా కార్యాలయం, ఆ పార్టీ నేత రావి వెంకటేశ్వరరావుపై దాడి కేసులో కాళీని కీలక సూత్రధారిగా పోలీసులు గుర్తించి అతడిపై కేసు నమోదు చేశారు. ఇప్పటికే ఈ కేసులో 13 మంది వైకాపా కార్యకర్తలు అరెస్టయి రిమాండ్‌లో ఉన్నారు. తాజాగా కాళీని అస్సాంలో గుడివాడ పోలీసు బృందాలు పట్టుకున్నాయి. వైకాపా హయాం లో గడ్డం గ్యాంగ్ ముసుగులో నిందితులు అరాచకాల కు పాల్ప డ్డారు. వైకాపా అధికారంలో ఉండగా 2022 డిసెంబర్ 25న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, తెదేపా కార్యాలయంపై పెట్రోల్ ప్యాకెట్‌లతో దాడులకు తెగబడ్డారు. ఈ విషయంపై నమోదైన కేసులో ఇప్పటికి వరకు 13 మంది కాళీ అనుచరు లను ఇటీవల గుడివాడ వన్‌టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్ట్ చేసి కోర్టుకు తరలిం చారు. ప్రధాన నిందితుడు కాళీ అప్పటి నుంచి పరారీలో ఉన్నాడు. మరోవైపు ఇదే కేసులో మాజీ మంత్రి కొడాలి నాని కూడా అరెస్ట్ అయ్యే అవకాశముంది. గతంలో అరెస్టయిన 13 మంది నిందితులను గుడివాడ వన్‌టౌన్ పోలీసులు కస్టడీకి తీసుకుని రెండురోజుల పాటు విచారించారు. ఈ క్రమంలో వారు కొడాలి నాని ఆదేశాల ప్రకారమే దాడులకు పాల్పడ్డామని వెల్లడించినట్లు సమాచారం. వారి మాటల్లో వాస్తవాలు ఉన్నట్లు రుజువైతే కొడాలి నానిని పోలీసులు అరెస్ట్ చేసే అవకాశముంది.

# ప్రజా పాలనలో అంతా మంచే చేస్తున్నాం

- నల్లగొండ ప్రాజెక్టుపై మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి సమీక్ష
- ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్‌తో 4 లక్షల ఎకరాలకు నీరు
- దశాబ్దాల కలను నెరవేర్చడంలో అశ్రద్ధ వద్దు
- అధికారులకు సూచించిన మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్31( వెలుతురు):**
తెలంగాణకు 2024లో చాలా మంచి జరిగిందని.. ప్రజాపాలనలో ప్రజలకు మంచి చేశామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖలో పూర్తి పారదర్శకత విధానాలు అమలు చేస్తున్నామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు ఇచ్చేలా ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వివరించారు. నల్గొండ లోకసభ స్థానం పరిధిలోని నీటిపారుల ప్రాజెక్టులపై జలసౌధలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఉత్తమ్ సమీక్షించారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఇంజినీర్లు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్ 4 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే ప్రాజెక్ట్ అని, ఎస్-ఎల్‌బిసి, బ్రాహ్మణవెళ్ళాంల నాకు ప్రథమ ప్రాధాన్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పనిచేయరని, కాంట్రాక్టర్ పని చేయకపోతే మంత్రిరికి చెప్పాలన్నారు. నల్గొండ ప్రజల దశబ్దాల కల ఎస్-ఎల్‌బిసి అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..దయచేసి అధికారులు కంటితుడుపు పనులు చేసే ప్రయత్నం చేయకండని ఆయన సూచించారు. సీరియస్ గా పని చేస్తే అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ పూర్తి చేయొచ్చన్నారు. ఎస్ఎల్‌బిసి ఒక వరల్డ్ వండర్.. అది పూర్తయితే.. ప్రపంచమంతా వచ్చి చూస్తుందని, చాలా భాద్యతతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. మా బ్రదర్ 26 బోర్లు వేసినా నీళ్లు రాలేక పంట వదిలేశారు.. నల్గొండ అంత విపత్కర పరిస్థితిలో ఉందని, ముఖ్యమంత్రి , ఇరిగేషన్ మంత్రి , డిప్యూటీ సీఎం అందరూ సపోర్ట్ చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. అమెరికా ఇంజనీర్లతో కలిసి పనుల్ని వేగవంతం చేయండని, ప్రాజెక్ట్ కోసం ఏం కావాలన్నా చేసే మంత్రిగా నేనున్నానన్నారు. చిన్న చిన్న సమస్యలతో పనులు ఆపడంపై సీరియస్ అయిన మంత్రి కోమటిరెడ్డి.. ఎంత ఆలస్యం అయితే అంత ఖర్చులు పెరుగుతాయన్నారు. అమెరికన్ ఇంజినీర్లు ఆనాడు మిషన్ అమర్చిన రోజు 3 మూడు రోజులు ప్రాజెక్ట్ దగ్గరే ఉన్నానని, అదిపూర్తి అయితే, ఫర్ షోర్ నుంచి. నీళు తీసోవచ్చన్నారు. ఈ ప్రాజెక్టుల విషయంలో నిధుల కొరత రాకుండా చూస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా చంద్రబాబు పాలన

- పెన్షన్ల పంపిణీలో విప్ కాలువ శ్రీనివాసులు

**అనంతపురం,డిసెంబర్31( వెలుతురు):**
ప్రజా సంక్షేమమే లక్ష్యంగా చంద్రబాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని బొమ్మనహాల్ మండలం నెమకల్లు గ్రామంలో మంగళవారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి సామాన్యుడికి ప్రగతి ఫలాలు అందించాలని సీఎం నిత్యం తపన పడుతుంటారన్నారు. ప్రతి పేదవాడు ఆనందంగా ఉండాలి. ఆకలితో ఉండకూడదనే ఆయన ఆలోచన ప్రశంసనీయం. ఇదే గ్రామంలో గత నెల ముఖ్యమంత్రి అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించి వారిలో 43 మందికి ఈనెల కొత్తగా ఫించన్లు అందచేయడం జరుగుతోందన్నారు. ప్రజల కోసం ఇంతగా పరితపించే వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండటం మన రాష్ట్ర ప్రజానీకం చేసుకొన్న గొప్ప అదృష్టమని పేర్కొన్నారు. ఏరాష్ట్రంలో జరగని విధంగా, ఎవ్వరు చేయని విధంగా మన రాష్ట్రంలో చంద్రబాబు చేస్తున్నారన్నారు. పింఛన్లు పొందుతున్న వారు ఎవరి మీద ఆధారపడకుండా తమ కాళ్ళమీద నిలబడ్డామనే విశ్వాసం, భరోసాతో బతుకు తున్నారన్నారు. ప్రతినెలా ఒకటో తేదీ కంటే ముందే నేరుగా ప్రజల ఇంటి ముంగిటికే వెళ్లి ఫించన్లు అందించటం గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్లు తెలియచేశారు. చంద్రబాబు ఈ గ్రామానికి రావడంతో గ్రామ భవిష్యత్ మారబోతోందన్నారు. ఆదర్శ వంతమైన గ్రామంగా తీర్చిదిద్దటానికి ? గ్రామంలో బిసి బాలుర ఆశ్రమ పాఠశాల, రూ. 3.75కోట్లతో ఆంజనేయ స్వామి ఆలయ ఆధునీకరణ చేస్తామన్నారు. సిమెంట్ రోడ్లు, మురికి కాల్వలు, అర్హులైన వారందరికీ పక్కా ఇండ్లు, ఇంటిపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి ఫలకాల ఏర్పాటు చేస్తామన్నారు. ఇతరత్ర మౌలిక సదుపాయాలతో జిల్లాలోనే ఓ ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు.

# మన్మోహన్ భార్య గురుశరణ్ కౌర్‌కు భద్రత కొనసాగింపు

- కేంద్రం కీలక ప్రకటన విడుదల

**న్యూఢిల్లీ,డిసెంబర్31( వెలుతురు):**
ఇటీవల మృతి చెందిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భార్యకు జడ్ ప్లస్ భద్రత కొనసాగించడంపై కేంద్ర ప్రభుత్వం మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. మన్మోహన్ సింగ్ భార్య గురుశరణ్ కౌర్‌కు జడ్ ప్లస్ భద్రతను ఇకపై కొనసాగించాలని నిర్ణయించినట్లు కేంద్ర ప్రభుత్వం మంగళవారం స్పష్టం చేసింది. గురుశరణ్ కౌర్ విషయంలో జెడ్ ప్లస్ కేటగిరీ కింద సీఆర్‌పీఎఫ్ రక్షణ కొనసాగిస్తుందని వెల్లడించింది. అయితే ఆమె ప్రాణాలకు ముప్పునకు సంబంధించిన అంశంపై సమీక్ష తర్వాత నిర్వహిస్తామని తెలిపింది. ఈ రక్షణలో ఉన్నవారందరికీ భద్రత కొనసాగుతుందని వెల్లడించింది. సాధారణ పక్రియలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్.. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో డిసెంబరు 26వ తేదీన ఢిల్లీలోని ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. 1990వ దశకంలో ప్రధాని పీవీ నరసింహారావు కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా ఆయన పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దీంతో దేశంలో ఆర్థిక సరళీకరణ శకానికి ఆయన నాంది పలికారు. ఆయన అంత్యక్రియలు శనివారం రాజ్‌ఘాట్ సమీపంలోని నిగంబోధ్ ఘాట్‌లో ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించింది. ఇక మన్మోహన్ సింగ్ స్మారకంపై అటు అధికార బీజేపీ, ఇటు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీల మధ్య విమర్శ, ప్రతి విమర్శలు చోటు చేసుకున్నాయి.

# ఆందోళనకరంగా ఆహార ద్రవ్యోల్బణం

- పెరుగుతున్న ధరలతో సామాన్యలకు కష్టం
- దిగజారుతున్న జీవన ప్రమాణాలపై నిర్లక్ష్యం



**న్యూఢిల్లీ,డిసెంబర్31 వెలుతురు:**
ద్రవ్యోల్బణాన్ని అదుపులోనే ఉంచామని చెబుతున్న మోడీ ప్రభుత్వం ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదలపై మాత్రం అబద్దాలు చెబుతోంది. మరో వైపు నిత్యావసరాల ధరల అదుపునకు ఆహార పదార్థాల నిల్వలపై పరిమితులు, ఎగుమతులపై నిషేధం, ఎక్స్‌పోర్టులపై సుంకాల పెంపు వంటి కాయకల్ప చర్యలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తోంది. ఆ చర్యలు ధరల పెరుగుదలను స్వల్పంగా కూడా కట్టడి చేయలేక పోతున్నాయని పూట గడవటం కష్టంగా పరిణమించిన ప్రజల దైనందన జీవనం తెలియజేస్తోంది. ఆహార ద్రవ్యోల్బణం పెరగడానికి మరొక ముఖ్య కారణం వ్యవసాయ సంక్షోభం, వాతావరణ మార్పులు. ప్రభుత్వ విధానాలు వ్యవసాయ రంగాన్ని బలిపీఠం మీదికి ఎక్కించగా, కరువులు, తుపాన్లు, ఇతర విపత్తులు సాగును ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. దేశంలో ఆహార పదార్థాల ధరలు తారెత్తిస్తున్నాయని కేంద్ర గణాంకశాఖ తాజాగా విడుదల చేసిన 'కుటుంబ వినియోగ వ్యయం-2023-24' నివేదిక స్పష్టం చేసింది. కొత్త గృహ వినియోగ సర్వే డేటా అంతకు ముందు సంవత్సరం కంటే ఆహార పదార్థాలపై వ్యయం పెరిగిందని వెల్లడించింది. ఈ సర్వే గతేడాదికి సంబంధించినది. ఈ సంవత్సరం డేటా కనుక వస్తే ధరల వికటాట్టహాసం మరింత ఆవిష్కృతం అవుతుంది. 2023-24లో కుటుంబ నెలవారీ ఖర్చుల్లో గ్రామీణులు ఆహారం కోసం చేసిన ఖర్చు 47.04 శాతం కాగా అంతకు ముందు సంవత్సరం ఆ వ్యయం 46.40 శాతంగా ఉంది. నిరుడు పట్టణ వాసుల్లో ఆహారం కోసం చేసిన ఖర్చు 39.68 శాతం కాగా మునుపటి ఏడాది అది 39.17 శాతం. కుటుంబాల ఆహార ఖర్చు అంతకంతకూ పెరగడమంటే దానర్థం నిత్యావసరాలైన బియ్యం, ఉప్పు, పప్పు, చక్కెర, వంట నూనె, కూరగాయల ధరలు పెరుగుతున్నాయనే. ధరల పెరుగుదల ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదల తీవ్రతను సూచిస్తోంది. పెరుగుతోందన్నది వాస్తవ చిత్రం. పోషకాహార లోపం వలన చిన్నారుల్లో, మహిళల్లో ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలు రోజూ చర్చించుకుంటున్నవే.

ప్రపంచ ఆకలి సూచిలో భారత దేశం స్థానం ఎక్కడో చిట్ట చివరన కునారిల్లుతోంది. కొన్నేళ్లుగా మన స్థానంలో ఎలాంటి మార్పు లేదు. 2030 నాటికి ఆకలి లేని ప్రపంచాన్ని సాధించాలని ఐక్యరాజ్యసమితి నిర్దేశిరచిన లక్ష్యం సమీప భవిష్యత్తులో నెరవేరే జాడ కనిపించట్లేదు. ఈ పరిస్థితుల్లో ఆహార వస్తువుల ధరల పెరుగుదల, ప్రమాదకర స్థాయికి ఆహార ద్రవ్యోల్బణం ప్రజలను ఇంకా ఆహారాన్ని దూరం చేస్తుంది.ఆహారంపై ఖర్చు గడచిన పన్నెండేళ్లల్లో, సంవత్సర సంవత్సరానికీ పెరుగుదల రేటు అంత పెద్దది కానప్పటికీ, మునుపటి సంవత్సరంనాటి ద్రవ్యోల్బణం పెరుగుదల రేటుతో పోల్చితే గృహ వినియోగ అంశాలను ప్రభావితం చేశాయని నివేదిక తెలుపుతోంది. ఏ గణాంకాలను ఏ రకంగా విశ్లేషించినా వాస్తవంలో జనసామాన్యానికి ధరలు మంట పుట్టిస్తున్నాయని, వారు ఆహారం కోసం చేసే ఖర్చు ధిక ఆహార ద్రవ్యోల్బణం అధిక రిటైల్ ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వడ్డీ రేట్లు తగ్గించకుండా అడ్డుకునేలా చేస్తుంది. వడ్డీ రేట్ల తగ్గింపునకు ఆహార ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకోరాదన్న డిమాండ్ ప్రముఖంగా ముందుకొస్తోంది. ప్రస్తుతానికి దానిపై ఆర్‌బిఐ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ భవిష్యత్తులో ఆ దిశగా ఆర్‌బిఐ అడుగులు పడవచ్చన్నది ఆర్థిక విశ్లేషకుల అభిప్రాయం. ప్రాతిపదిక సంవత్సరాలను మార్చినా, మరే జిమ్మిక్కు చేసినా ద్రవ్యోల్బణం తగ్గినట్టు చూపించవచ్చునేమో కానీ ఆహార ద్రవ్యోల్బణం సవాల్ అలాగే ఉంటుంది. నయా-ఉదారవాద విధానాలే అందుకు కారణం. ప్రభుత్వ ఖర్చు పెరిగితే ప్రజల ఉపాధి, ఆదాయాలు, సంక్షేమం మెరుగవుతాయి. ఆ ప్రభావం ద్రవ్యోల్బణాన్ని, ఆహార ద్రవ్యోల్బణం తగ్గించవచ్చునేమో కానీ నయా-ఉదారవాద విధానాలను విడనాడటం కాదు, వాటిని మరింత వేగంగా అమలు చేయసిద్ధమైంది కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వం. కాబట్టి ప్రజలు ధరల పెరుగుదలను, ఆ విధానాలను వ్యతిరేకించడమే ముఖ్యం.




# విభిన్నంగా హనుమజ్జయంతి

## తమిళనాట వింత సంస్కృతి

**చెన్నై,డిసెంబర్31 వెలుతురు:**
హిందువులు జరుపుకునే పండగలలో హనుమాన్ జయంతి ఒకటి. అయితే ఈ హనుమాన్ జయంతిని ఒకొక్క రాష్ట్రంలో ఒకోక్క సారి జరుపుకుంటారు. తాజాగా తమిళనాడులోని ప్రముఖ నమక్కల్ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇక్కడ ఆంజనేయ స్వామి విగ్రహం 18 అడుగుల పొడవుతో దేశంలోనే పొడవైన హనుమాన్ విగ్రహాలలో ఒకటిగా ప్రసిద్ధిగాంచింది. ఈ భారీ హనుమాన్ విగ్రహం ఏక శిలా విగ్రహం. ఇది 5వ శతాబ్దం నాటిదని నమ్మకం. ఈ ఆలయాన్ని ద్రావిడ శైలిలో పాండ్య పాలకులు నిర్మించారు. ఆలయ గర్భాలయానికి పైకప్పు ఉండదు. ఆంజనేయుడు తన నడుములో ఖడ్గాన్ని ధరించి సాలిగ్రామంతో చేసిన మాల చేతపట్టుకుని భక్తులకు దర్శనం ఇస్తాడు. దక్షిణ భారతదేశంలో హనుమంతుడి ఆలయాల్లో వడమాల నైవేద్యం ప్రసిద్ధి చెందింది. అయితే ఇలా వడలను స్వామికి నైవేద్యంగా సమర్పించడం వెనుక పురాణ కథ ఉంది. హనుమంతుడు చిన్నతనంలో.. బాల భానుడి చూసి.. అది తినే వస్తువుగా భావించి ఇష్టపడి.. సూర్యుడిని పట్టుకోవడానికి ఆకాశంలో ఎగురుతూ వెళ్తున్నాడు. అదే సమయంలో రాహు గ్రహం.. గ్రహణం కోసం సూర్యుడిని పట్టుకోవడానికి వస్తున్నాడు. ఇరువు ఒకే సమయంలో సూర్యుడి వైపు పయనించడం మొదలు పెట్టినా.. ఈ రేసులో, హనుమంతుడు, వాయు నందనుడు సులభంగా గెలిచాడు. బాల హనుమంతుని శౌర్యం చూసిన రాహువు హనుమంతుడిని మెచ్చుకున్నాడు. అంతేకాదు హనుమంతుడికి ఒక వరం ఇచ్చాడు. హనుమంతుడిని పూజించే వారు మినప పప్పుతో చేసిన ఆహారాన్ని నైవేద్యంగా సమర్పిస్తే రాహు దోషం నుంచి ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నాడు. అయితే అలా సమర్పించే మినప పప్పు ప్రసాదం ఎలా ఉండాలో కూడా వివరించాడు. అందుకనే హనుమాన్ ఆలయాల్లో వడమాలలను భక్తులు సమర్పిస్తారు. అయితే ఈ వడమాలలోని వడల సంఖ్యకు నియమాలు లేవు.వాయుపుత్రుడి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా అలంకరించారు. భారీ వడమాలను స్వామివారికి సమర్పించారు .మిళనాడులోని సేలం సమీపంలోని నమక్కల్ లో ఉన్న హనుమంతుడి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారు జామున ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించి స్వామివారికి భారీ వడ మాలను సమర్పిమ్చారు. హనుమాన్ జయంతి వేడుకల నేపథ్యంలో మూల విరాట్ ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పువ్వులతో అలంకరించారు. స్వామివారిని భారీ సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఇక్కడ ఉన్న ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలను ప్రతి ఏడాది మార్గశిర నెల తొలి నక్షత్రం రోజున నిర్వహిస్తారు. వేకువజామున 18 అడుగుల పొడవున్న స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేయడంతో పాటు 1,00,008 వడల తో తయారు చేసిన మాలను అలంకరించారు. విశేష పూజల అనంతరం కర్పూర హారతినిచ్చారు. మధ్యాహ్నం కొబ్బరి నూనె, పాలు, పెరుగు, చందనం, శనగ పిండి, పంచామృతంతో అభిషేకం చేశారు. సాయంత్రం 4 గంటలకు ఆంజనేయ స్వామికి ముత్తంగి అలంకరణ చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# ఇక చరిత్రలోకి జారుకున్న 2024

- కొత్త అడుగుల్లోకి ప్రవేశించిన ప్రపంచం
- నూతన సంవత్సరంలోకి తొలిగా కిరిబాటి దీవులు
- తరవాత క్రమంలో న్యూజిలాండ్ ప్రవేశం




**న్యూఢిల్లీ,డిసెంబర్31( వెలుతురు):**
ప్రపంచ దేశాలకు కొత్త అధినేతలను తీసుకొచ్చిన 2024 ఇక చరిత్రగా మిగలనుంది.అది అందించిన జ్ఞాపకాలను మదిలో పదిలం చేసుకొని.. కొత్త అడుగులు వేయడానికి ప్రపంచం సిద్ధం అవుతోంది. అయితే మనకంటే ముందే కొన్ని దేశాలు కొత్త ఏడాదిని ఆహ్వానించాయి. పసిఫిక్ మహా సముద్రంలోని కిరిబాటి దీవుల్లోని ప్రజలు అందరికంటే ముందే నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన చాతమ్ ఐలాండ్స్ 2025లోకి ప్రవేశించింది. న్యూజిలాండ్ వాసులు కూడా 2025లోకి అడుగుపెట్టారు. భారత్‌లో కాలమానం ప్రకారం సాయంత్రం 4.30 గంటలకు ఆ దేశం కొత్త ఏడాదిని స్వాగతించింది. ఆనందోత్సాహాల మధ్య కివీస్ ప్రజలు నూతన సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు సిద్ధమయ్యారు. ఆక్లాండ్ స్కై టవర్ వద్ద న్యూఇయర్ వేడుకలు అట్టహాసంగా మొదలు అయ్యాయి. ఆస్ట్రేలియాలో మనకంటే అయిదున్నర గంటల ముందు నూతన సంవత్సరం మొదలవుతుంది. ఇక సూర్యుడు ఉదయించే దేశంగా పేరున్న జపాన్ కూడా మూడున్నర గంటల ముందే 2025లోకి అడుగుపెడుతుంది. ఇదే సమయానికి దక్షిణ కొరియా, ఉత్తరకొరియా దేశాలు కూడా కొత్త ఏడాదిలోకి ప్రవేశిస్తాయి. భారత్ పొరుగు దేశాలైన భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మనకంటే 30 నిమిషాల ముందు కొత్త సంవత్సరంలోకి వెళ్తాయి. సమోవాలో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమైన ఎనిమిదిన్నర గంటలకు మనం 2025లోకి అడుగుపెడతాం. అదే సమయానికి భారత్‌తో పాటు శ్రీలంకలోనూ జనవరి ఒకటి వస్తుంది. ఇక మన తర్వాత సుమారు నాలుగున్నర గంటలకు అత్యధికంగా 43 దేశాలు ఒకేసారి కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతాయి. వాటిలో జర్మనీ, నార్వే, ఫ్రాన్స్, ఇటలీ లాంటి ఐరోపా దేశాలతో పాటు కాంగో, అంగోలా, కామెరూన్ లాంటి ఆఫ్రికా దేశాలు ఉన్నాయి. భారత్ తర్వాత అయిదున్నర గంటలకు ఇంగ్లండ్‌లో న్యూఇయర్ మొదలవుతుంది. మనకు జనవరి 1 ఉదయం 10.30 గంటలు అయినప్పుడు అమెరికాలోని న్యూయార్క్ కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతుంది. ఇక కొత్త సంవత్సరం ఆఖరుగా వచ్చే భూభాగాలు అమెరికా పరిధిలోని బేకర్, హోవార్డ్ దీవులు. అయితే ఇక్కడ జనావాసాలు లేకపోవడంతో అమెరికన్ సమోవాను చివరిదిగా పరిగణిస్తారు. రష్యాలో నూతన సంవత్సర వేడుకలను రెండుసార్లు జరుపుకొంటారు. ఆయా దేశాల క్యాలెండర్ల ప్రకారం అక్కడ న్యూఇయర్

# ఏటా ఫీజుల పెంపుతో విద్యార్థులపై భారం

- ప్రైవేట్ విద్యా సంస్థలపై ప్రభుత్వం అజమాయిషీ
- విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి



**హైదరాబాద్,డిసెంబర్31( వెలుతురు):**
ప్రైవేట్ విద్యా సంస్థలను ఈ ప్రభుత్వం నియంత్రిస్తుందని విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రతి ఏడాది ఫీజు పెంచులను కోవడం సమంజసం కాదన్నారు. ఫీజుల నియంత్రణ కోసం చట్టం తీసుకురావాలని, ప్రభుత్వానికి తాము సిఫార్సు చేస్తున్నామని తెలిపారు. పిర్యాదులు స్వీకరణ పరిష్కారం కోసం అధికారాలతో కూడిన ఒక ప్రత్యేక వ్యవస్థ ఉండాలన్నారు. మాతృ భాష నేర్చుకోవాలి కానీ.. మాతృ భాషలోనే బోధన అంటే కరెక్ట్ కాదని ఆకునూరి మురళీ పేర్కొన్నారు. 'ప్రైవేట్ విద్యా సంస్థలను ఈ ప్రభుత్వం నియంత్రిస్తుంది. ఫీజుల నియంత్రణ కోసం చట్టం తీసుకురావాలి. ఈ విషయమై ప్రభుత్వానికి సిఫార్సు చేస్తున్నాం. ప్రైవేట్ విద్యా సంస్థలను స్ట్రీమ్ లైన్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారు. ప్రైవేట్ స్కూల్స్ అసంబద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి.

ఒక స్కూల్లో అప్లికేషన్ ఫీజు రూ.4,500గా ఉంది. స్కూల్స్ సేల్స్ యాక్టివిటీ నుండి పూర్తిగా బయటకు రావాలి. ప్రభుత్వం ఆ వైపున చర్యలు తీసుకుంటుంది. పిర్యాదులు స్వీకరణ పరిష్కారం కోసం అధికారాలతో కూడిన ఒక ప్రత్యేక వ్యవస్థ ఉండాలి' అని విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు. 'మాతృ భాష నేర్చుకోవాలి కానీ.. మాతృ భాషలోనే బోధన అంటే కరెక్ట్ కాదు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీలో కొన్ని మంచి అంశాలు ఉన్నాయి. ప్రతి ఏడాది ఫీజు పెంచుకోవాలని అనుకోవడం సమంజసం కాదు.స్కూల్లోకి ఎఫ్డీఐలు కూడా వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి లేక రాస్తాము. స్కూల్లను కేటగిరీలుగా విభజిస్తాం. ఒక వారంలో ప్రభుత్వానికి రిపోర్ట్ ఇస్తాము' అని విద్యా కమిషన్ ఛైర్మన్ తెలిపారు.

## పట్నం నరేందర్‌రెడ్డికి నోటీసులు



**హైదరాబాద్, డిసెంబర్ 31 ( వెలుతురు):**
కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి బొంరాస్‌పేట పోలీసులు నోటీసులు ఇచ్చారు. కాంగ్రెస్ నేత శేఖర్‌పై రోటిబండ తండావాసులు దాడి చేసిన ఘటనలో జనవరి 2న విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఇప్పటికే రోటిబండ తండా ఘటనలో పట్నం నరేందర్ రెడ్డికి హైకోర్టు షరతులతో కూడి బెయిల్ ఇచ్చింది. అయితే బెయిల్‌పై ఉండి కూడా షరతులను ఉల్లంఘిస్తూ ప్రెస్ మీట్ పెట్టారని బొంరాస్‌పేట పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఎల్లుండి విచారణకు రావాలని మాజీ ఎమ్మెల్యేకు నోటీసులు పంపించారు.

## ఇస్రో ప్రయోగం విజయవంతంతో చంద్రబాబు హర్షం



**అమరావతి,డిసెంబర్31( వెలుతురు):**
ఇస్రో ప్రయోగించిన పీఎస్ఎల్వి-సి 60 మిషన్ మరో మైలురాయిని చేరుకోవడం పట్ల ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సామాజిక మాద్యమం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. కక్ష్యలో స్పేస్ డాకింగ్ ప్రయోగం విజయవంతం అవడం ఆర్బిటాల్ డాకింగ్‌లో భారతదేశ సామర్థ్యాన్ని ప్రపంచానికి తెలియజేస్తోందన్నారు. ఇది మానవ సహిత అంతరిక్ష యానానికి, ఉపగ్రహాల మెయింటినెన్స్‌కు ఈ ప్రయోగం ఎంతో ఉపయోగంగా ఉంటుందని అన్నారు. ఈ మిషన్ సక్సెస్ కావడంతో చంద్రయాన్ 4, చంద్రుని నమూనాలతో తిరిగి రావడం, భారతీయ అంతరిక్ష స్టేషన్ వంటి లక్ష్యాలకు మరింత చేరువ చేసిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## పివి ఎక్స్‌ప్రెస్‌పై కారు ప్రమాదం




**హైదరాబాద్,డిసెంబర్31( వెలుతురు):**
పివి ఎక్స్‌ప్రెస్ వే పై స్కోడా కారు బీభత్సం సృష్టించింది. ముందు వెళుతున్న కారు ను స్కోడా కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో రెండు కార్లలో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. ఎయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో పెను ప్రమాదం తప్పింది. ఘటనా స్థలానికి వచ్చిన రాజేంద్ర నగర్ పోలీసులు మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణమన్నారు. గాయాలైన వారిని ఆస్పత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదంతో ఫ్లై ఓవర్ పై ట్రాఫిక్ జామ్ కావడంతో ట్రాఫిక్ క్లియర్ చేశారు . కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు రాజేంద్రనగర్ పోలీసులు.

## చీరాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాస



**బాపట్ల,డిసెంబర్31( వెలుతురు):**
బాపట్లలోని చీరాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. డ్రైనేజీ మురుగు కాల్వ పూడికలు సరిగ్గా తీయడం లేదంటూ వైసీపీ కౌన్సిలర్ రాములు ఛైర్మన్ శ్రీనివాసరావుకు వినతి చేశారు. ఎమ్మెల్యే కొండయ్య సారధ్యంలో డ్రైనేజీ పనులు చురుగ్గా సాగుతున్నాయని టీడీపీ కౌన్సిలర్లు స్పష్టం చేశారు. ఈ అంశంపై కౌన్సిల్ సమావేశంలో టీడీపీ, వైసీపీ కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుందకుంది. సభలో తీవ్ర గందరగోళ పరిస్థితి నెలకొనడంతో సభను ఛైర్మన్ శ్రీనివాసరావు అర్ధాంతరంగా వాయిదా వేశారు.

## చిత్తూరు జడ్పీ సమావేశంలో ఉద్రిక్తత

- కూటమి, వైసీపీ సభ్యుల మధ్య మాటల యుద్ధం



**చిత్తూరు,డిసెంబర్31( వెలుతురు):**
చిత్తూరు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో రసాభాసగా మారింది. కూటమి సభ్యులు, వైసీపీ సభ్యుల మధ్య మాటల యుద్ధం నెలకొంది. టీడీపీ సభ్యులపై పరుష పదజాలం తో వైసీపీ సభ్యులు దూసుకెళ్లారు. నిధుల పంపిణీ పనుల కేటాయింపులు వైసీపీ సభ్యులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదంటూ సమావేశంలో ఆ పార్టీ సభ్యులు వాదనకు దిగారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలో మండల సర్వసభ్య సమావేశాలను జరగనీయకుండా కూటమి శ్రేణులు అడ్డుకుంటున్నాయంటూ వైసీపీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు కోర్టు కు వెళ్లి అనుమతులు తెచ్చుకుని సమావేశాలు నిర్వహించాలనుకున్న కత్తులు, కర్రలతో సమావేశంలో జరగనీకుండా కూటమి శ్రేణులు అడ్డుకుంటున్నారన్న వైసీపీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ఆరోపించారు. వైసీపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై టీడీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం తరహాలో కూటమి ప్రభుత్వం పాలన కొనసాగించడం లేదని టీడీపీ ఎమ్మెల్యేలు ఎదురుదాడికి దిగారు. పుంగనూరుకు చంద్రబాబును రానీయకుండా అడ్డుకున్న సంస్కృతి వైసీపీది కాదా అంటూ టీడీపీ సభ్యుల ఎదురుదాడితో వైసీపీ శ్రేణులు వెనక్కి తగ్గారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో నిబంధనల ప్రకారమే అభివృద్ధి జరిగిందా అంటూ ప్రశ్నించారు. అభివృద్ధి పనులపై చర్చకు సిద్ధమేనా అంటూ టీడీపీ సభ్యులు సవాల్ విసిరారు.

## కనీసం జీవితాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు


- డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కష్టాలు తెచ్చింది : హరీశ్‌రావు



**హైదరాబాద్, డిసెంబర్ 31 ( వెలుతురు):**
పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తాం అంటూ డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులకు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం శోచనీయం. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న 6 వేల మంది ఆర్పీలకు ఆరు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నా వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. జీతాల కోసం ఉద్యోగులు రోడ్డెక్కి నిరసనలు తెలుపుతున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా లేకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అయినా ఆర్పీల పెండింగ్ జీతాలను చెల్లించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కేరళ నర్సుకు దక్కని ఊరట

- వ్యక్తిని హత్య చేసిన కేసులో ఉరిశిక్ష
- క్షమాభిక్షను తిరస్కరించిన ఆ దేశ అధ్యక్షుడు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 31 ( వెలుతురు):**
యెమెన్ దేశంలో అక్కడి వ్యక్తిని హత్య చేసిన కేసులో దోషిగా తేలి ఉరిశిక్ష పడిన భారతీయ నర్సు నిమిషా ప్రియకు ఆ దేశ అధ్యక్షుడి కరుణ దక్కలేదు. ఆమె పెట్టుకున్న క్షమాభిక్ష పిటిషన్‌ను యెమెన్ అధ్యక్షుడు రషద్ అల్-అలిమి తిరస్కరించారు. దాంతో ఆమెకు మరణశిక్షకు అధ్యక్షుడి ఆమోదం లభించినట్లయ్యింది. అయితే నర్సు మరణిశిక్షకు ఆమోదం తెలిపిన అధ్యక్షుడు.. ఆ శిక్ష అమలుకు మాత్రం నెల రోజుల గడవు ఇచ్చారు. నిమిషా ప్రియ 2017లో తలాల్ అబ్దో మహదీ అనే యెమెన్ పౌరుడి నుంచి తన పాస్‌పోర్ట్‌ను తీసుకునే క్రమంలో అతడికి మత్తుమందు ఇంజెక్ట్ చేసి హతమార్చినట్లు కేసు నమోదైంది. అనంతరం పోలీసుల విచారణలో ఆమె హత్యకు పాల్పడినట్లు నిర్ధారణ అయ్యింది. దాంతో ట్రయల్ కోర్టు 2018లో నిమిషాకు ఉరిశిక్ష విధించింది. దానిపై నర్సు నిమిషా సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. కానీ, సుప్రీంకోర్టు కింది కోర్టు తీర్పునే సమర్థించింది. దాంతో నిమిషా ప్రియ యెమెన్ అధ్యక్షుడిని క్షమాభిక్ష కోరింది. తాజాగా యెమెన్ అధ్యక్షుడు ఆమె క్షమాభిక్ష పిటిషన్‌ను తిరస్కరించారు. అయితే ఉరిశిక్ష అమలుకు నెల రోజుల సమయం ఇచ్చారు. ఈ పరిణామాలపై కేంద్ర విదేశాంగ శాఖ స్పందించింది. యెమెన్‌లో నిమిషా ప్రియా మరణశిక్ష అంశం తమ దృష్టికి వచ్చిందని తెలిపింది. శిక్ష నుంచి ప్రియను బయటపడేయటానికి ఆమె కుటుంబం చేస్తున్న ప్రయత్నాలు, పడుతున్న ఆవేదనను తాము అర్థం చేసుకున్నామని పేర్కొంది. ఈ విషయంలో భారత ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. నిమిషా ప్రియను ఉరిశిక్ష నుంచి తప్పించడానికి ఆమె కుటుంబసభ్యులు ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో యెమెన్ అధ్యక్షుడు ఆమె క్షమాభిక్షను తిరస్కరిండం దిగ్భ్రాంతికి గురిచేసిందని జైశ్వాల్ పేర్కొన్నారు. కేరళలోని పాలక్కడ్ జిల్లాకు చెందిన నిమిషా ప్రియ ఉపాధి కోసం 2014లో భర్త, కూతురితో కలిసి యెమెన్‌కు వెళ్లారు. ఆర్థిక కారణాలవల్ల భర్త థామస్, కూతురు కొద్ది రోజుల్లోనే స్వదేశానికి వచ్చారు. ప్రియ మాత్రం అక్కడి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తూ.. ఏడాది తర్వాత సొంతంగా క్లినిక్ ఏర్పాటు చేసుకోవాలని భావించింది. అందుకోసం తన భర్త స్నేహితుడైన తలాల్ అబ్దో మహదీ సహాయం కోరింది. అక్కడ విదేశీయులు ఏదైనా సొంత వ్యాపారం లేదా సంస్థ ఏర్పాటు చేయడానికి అవసరమయ్యే లైసెన్స్ పొందాలంటే యెమెన్ జాతీయులు హామీ ఇవ్వాల్సి ఉంటుంది. అందుకే ఆమె తలాల్ సాయం కోరింది. ఈ క్రమంలో నిమిషా ప్రియ పాస్‌పోర్టును తన దగ్గర పెట్టుకున్న తలాల్ అబ్దో.. ఆ తర్వాత దాన్ని తిరిగి ఇచ్చేందుకు ని రాకరించాడు. దాంతో నిమిషా తన పాస్‌పోర్టును తిరిగి తీసుకోవడం కోసం అతడికి మత్తుమందు ఇచ్చి హత్యచేసింది.

## ఐఆర్‌సీటీ మళ్లీ డౌన్

- ఇది నెలలో మూడోసారి.. తీవ్ర అసహనానికి గురైన ప్రయాణికులు

IRCTC

**న్యూఢిల్లీ, డిసెంబర్ 31 ( వెలుతురు):**
ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజమ్ కార్పొరేషన్ వెబ్‌సైట్ మరోసారి డౌనయ్యింది. మంగళవారం ఉదయం ఆశ్చర్యకరంగా తత్కాల్ టికెట్ బుకింగ్ సమయంలోనే వెబ్‌సైట్ మొరాయించింది. దాంతో యూజర్లు తీవ్ర ఇబ్బందిపడ్డారు. ప్రస్తుతం వెబ్‌సైట్‌ను సరిదిద్దే పనులు కొనసాగుతున్నాయని, అందువల్ల కొంతసేపు టికెట్ బుకింగ్‌లు, కాన్సిలేషన్‌లు చేయడం వీలుపడదని ప్రకటించారు. కాగా, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ డౌన్ అవడం ఈ నెలలో ఇదే తొలిసారి కాదు. ఇప్పటికే రెండు సార్లు ఈ సమస్య వచ్చింది. తాజాగా మూడోసారి సమస్య తలెత్తింది. డిసెంబర్ 26న ఏకంగా గంటన్నర పాటు బుకింగ్స్ నిలిచిపోయాయి. అంతకు ముందు డిసెంబర్ 9న కూడా వెబ్‌సైట్ రెండు గంటలపాటు సతాయించింది. ఇప్పుడు న్యూ ఇయర్ సందర్భంగా టూర్ ప్లాన్ చేసుకున్నవాళ్లు టికెట్ బుక్ చేసుకుందామంటే సమస్య తలెత్తింది. వెబ్‌సైట్ ట్రాకర్ డౌన్ డిటెక్టర్ ప్రకారం దాదాపు 47 శాతం మందికి వెబ్‌సైట్ యాక్సెస్ కాలేదు. 42 శాతం మందికి యాప్ ఓపెన్ కాలేదు. 10 శాతం మంది టికెట్ బుకింగ్ చేసుకోలేకపోయారు. ఉదయం 10 గంటల నుంచి యూజర్లు పలు సమస్యలు ఎదుర్కొన్నారు. దీనిపై రైల్వేశాఖ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. గతంలో రెండుసార్లు సైట్ డౌన్ అయినప్పుడు కూడా రైల్వే శాఖ ఎలాంటి స్పందన తెలుపలేదు. కాగా ఈ నెలలో మూడు సందర్భాల్లోనూ తత్కాల్ టికెట్లు ప్రారంభం కావడానికి సరిగ్గా 10 నిమిషాల ముందే ఉదయం 9.50 గంటలకు సైట్ డౌన్ కావడం గమనార్హం.

## హైవే రోడ్డుపై కూలిన ఐరన్ బోర్డు

- 50 కార్లకు పైగా పంక్చర్.. భారీగా ట్రాఫిక్ జామ్

**ముంబై, డిసెంబర్ 31 ( వెలుతురు):**
మహారాష్ట్రలోని ముంబై-నాగ్‌పూర్ సమృద్ధి మహామార్గ్‌పై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. సోమవారం రాత్రి 10 గంటల సమయంలో మాలేగావ్, వనోజా టోల్ ప్లాజా మధ్య హైవేపై ఓ ఐరన్ బోర్డు విరిగిపడింది. దీంతో సుమారు 50కిపైగా ట్రక్కులు, కార్లు పంచర్ కావడంతో ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వాహనాలను రోడ్డుపై నుంచి తొలగించకపోవడంతో అర్ధరాత్రి వరకు వాహనదారులు ఇక్కట్లు ఎదుర్కొన్నారు. సమృద్ధి మహామార్గ్‌ను నాగ్‌పూర్-ముంబై మధ్య నిర్మిస్తున్నారు. మొత్తం 701 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారిని ప్రస్తుత సీఎం ఫడ్నవీస్ కలల ప్రాజెక్టుగా పేర్కొంటారు. ఇప్పటికే ఈ ఎక్స్‌ప్రెస్ వేలో రెండు దశలు పూర్తయ్యాయి. దీంతో 600 కిలోమీటర్లు అందుబాటులోకి వచ్చినట్లయింది. అయితే డిజైన్ లోపాలతో హైవేపై తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

## మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 31 ( వెలుతురు):**
మాజీ ప్రధానమంత్రి, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి పట్ల బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు మన్మోహన్ సింగ్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఢాకాలోని భారత హైకమిషన్‌ను సందర్శించిన యూనస్.. అక్కడ మన్మోహన్ సింగ్ చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అనంతరం అక్కడి సంతాప పుస్తకంలో సంతాప సందేశాన్ని కూడా రాశారు. మన్మోహన్ సింగ్ మరణించిన విషయం తెలిసిందే. ఈనెల 26న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచారు. ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో శనివారం ఆయన అంత్యక్రియలు జరిగాయి. కేంద్రం అధికార లాంఛనాలతో ఆయనకు తుది వీడ్కోలు పలికింది. మన్మోహన్ పెద్ద కూతురు ఉపిందర్ సింగ్ తన తండ్రికి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఆయన అస్తికలను కుటుంబ సభ్యులు యమునా నదిలో కలిపారు. మజ్ను కా తిలా గురుద్వారా సమీపంలోని అష్ట్ ఘాట్ వద్ద సిక్కు సంప్రదాయాలను అనుసరించి ఆదివారం ఆయన అస్తికలను నదిలో నిమజ్జనం చేశారు.

## ఈ ఏడాదిలో ఇదే బెస్ట్ మూవీ..

### జాన్వీ కపూర్

తమిళ అగ్ర కథానాయకుడు శివ కార్తికేయన్, నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ అమరన్ . ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. శివ కార్తికేయన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. తాజాగా ఈ చిత్రానికి బాలీవుడ్ స్టార్ నటి జాన్వీకపూర్ రివ్యూ ఇచ్చారు. ఈ ఏడాది 'అమరన్' బెస్ట్ మూవీ అని పేర్కొన్నారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'అమరన్' చిత్రాన్ని చూడటం కాస్త ఆలస్యమైనట్లు చెప్పుకొచ్చారు. ఈ చిత్రంలోని ప్రతీ సన్నివేశం తన హృదయాన్ని కదిలించిందని.. ఒక మంచి సినిమాతో ఈ ఏడాదిని ముగించినట్లు జాన్వీ తన స్టోరీస్‌లో రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.



## బాలయ్యబాబుతో రాంచరణ్ సందడి



నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న సూపర్ హిట్ టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే'. ఇప్పటికే మూడు సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకున్న ఈ షో నాలుగో సీజన్‌లో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఈ సీజన్‌లో ఇప్పటికే పలువురు స్టార్స్ సందడి చేశారు. తాజాగా ఈ షోలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సందడి చేసేందుకు రెడీ అయ్యారు. ఇందులో భాగంగా షో షూటింగ్‌లో రామ్ చరణ్ పాల్గొన్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం. డాకు మహారాజ్, గేమ్ ఛేంజర్‌తో ఇండస్ట్రీకి గ్రాండ్ సక్సెస్ ఇవ్వబోతున్నాం' అంటూ బాలకృష్ణ తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. నాలుగో సీజన్‌లో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు, అల్లు అర్జున్, తమిళ నటుడు సూర్యలతో పాటు నవీన్ పొలిశెట్టి, వెంకటేశ్ తదితరులు వచ్చి సందడి చేసిన విషయం తెలిసిందే.

దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సురేశ్ బాబు వంటి వారు కూడా పాల్గొని వారి సినిమా ప్రమోషన్ చేశారు. ఇప్పుడు చరణ్ సందడి చేయబోతున్నారు. ఇది తెలుసుకున్న మెగా అభిమానులు తెగ ఖుషీ అవుతున్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే.

## మనల్ని ప్రేమించే వాళ్లు ఉన్నప్పుడు.. డ్రగ్స్ ఎందుకు..?

### వీడియో రిలీజ్ చేసిన ప్రభాస్



న్యూ ఇయర్ వేళ సినీ నటుడు ప్రభాస్ ప్రత్యేక వీడియో రిలీజ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తూ ఒక వీడియోను విడుదల చేశారు. అందులో డ్రగ్స్‌తో కలిగే అనర్థాలను వివరించారు. లైఫ్‌లో మనకు బోలెడన్ని ఆనందాలు ఉన్నాయని.. జీవితంలో కావాల్సినంత ఎంటర్‌టైన్‌మెంట్ ఉందని ప్రభాస్ తెలిపారు. మనల్ని ప్రేమించే, మన కోసం బతికేవాళ్లు ఉన్నప్పుడు.. జీవితాన్ని నాశనం చేసే డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్ అని ప్రశ్నించారు. మాదక ద్రవ్యాలకు నో చెప్పాలని పిలుపునిచ్చారు. మీకు తెలిసిన వాళ్లు ఎవరైనా డ్రగ్స్‌కు బానిసలు అయితే టోల్‌ఫ్రీ నంబర్ 8712671111కు కాల్ చేయాలని సూచించారు. డ్రగ్స్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బాధితులు కోలుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు.


## మరో వివాదంలో చిక్కుకున్న మంచు ఫ్యామిలీ

మంచు ఫ్యామిలీ మరో వివాదంలో చిక్కుకుంది. మంచు మనోజ్, మోహన్ బాబు మధ్య జరిగిన ఆస్తి వివాదం, ఆ తర్వాత జరిగిన పరిణామాలు తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల సంచలనం సృష్టించాయి. ఆ విషయాలు ఇప్పుడిప్పుడే సద్దుమణుగుతున్నాయనగా.. మంచు ఫ్యామిలీ మరో వివాదంలో ఇరుక్కుంది. మంచు విష్ణు సిబ్బంది అడవి పందులను వేటాడటం ఇప్పుడు వైరల్‌గా మారింది. హైదరాబాద్ జల్‌పల్లిలోని అటవీ ప్రాంతంలో మంచు విష్ణు మేనేజర్ కిరణ్ చిట్ట అడవి పందులను వేటాడాడు. వేటాడిన అడవి పందిని ఎలక్ట్రీషియన్ దేవేంద్ర ప్రసాద్ బంధించి తీసుకొచ్చాడు. అడవి పందిని వేటాడి తీసుకెళ్లినట్లు మేనేజర్ కిరణ్, ఎలక్ట్రీషియన్ ప్రసాద్‌పై ఇప్పటికే పలు ఆరోపణలు వచ్చాయని మంచు మనోజ్ తెలిపారు. వారిద్దరి చర్యలను తప్పుబడుతూ పలుమార్లు అభ్యంతరాలు కూడా వ్యక్తం చేశానని చెప్పారు. అయినప్పటికీ వారిద్దరూ పట్టించుకోకుండా ఇలాగే చేశారని చెప్పారు. ఇదిలా ఉంటే మంచు విష్ణు సిబ్బంది అడవి పందులను బంధించి తీసుకెళ్తున్న వీడియోలు ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. వీటిపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అడవి పందులను వేటాడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## 2025 లక్కీ ఇయర్

### - నిధి అగర్వాల్

వచ్చే ఏడాది ఆడియన్స్‌కి డబుల్ ట్రీట్ ఇవ్వనున్నది అందాలభామ నిధి అగర్వాల్. ఒకే ఏడాది ఇద్దరు సూపర్‌స్టార్లతో రెండు పానిండియా సినిమాల్లో ఆమె మెరవనున్నది. అందులో ఓ సినిమా పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు' కాగా, రెండో సినిమా ప్రభాస్ 'రాజా సాబ్'. ఈ సందర్భంగా ఆమె ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. 'పవన్ సార్‌తో 'హరిహర వీరమల్లు'లో నటించడం చాలా ఆనందంగా ఉంది. అసలు ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం గర్వకారణం కూడా. ఇక 'రాజా సాబ్'లో ప్రభాస్ సార్‌తో కలిసి నటించడం మరిపోలేని అనుభూతి. సినిమాకోసం టీమ్ మొత్తం డెడికేటెడ్‌గా పనిచేస్తున్నారు. ఈ రెండు పాన్‌ఇండియా సినిమాలూ 2025లోనే విడుదల కానున్నాయి. అందుకే 2025 నా లక్కీ ఇయర్. వీటితో పాటు వచ్చే ఏడాది తెలుగు, తమిళంలో మరికొన్ని సర్‌ప్రైజింగ్ మూవీస్‌లో నటిస్తున్నాను. వాటి గురించి త్వరలో తెలియజేస్తా.' అన్నారు నిధి అగర్వాల్.



## తన వల్లే ఈ అవకాశం వచ్చింది

### సమంతకు థాంక్స్ చెప్పిన క్రీర్తిసురేష్

మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ . తెలుగు, తమిళంలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే బాలీవుడ్‌లోకి కూడా ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. వరుణ్ ధావన్‌తో కలిసి 'బేబీ జాన్' చిత్రంలో నటించింది. ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ క్రమంలో 'బేబీ జాన్' చిత్రంలో అవకాశం గురించి మహానటి తాజాగా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది. స్టార్ నటి సమంత కారణంగానే తనకు 'బేబీ జాన్' చిత్రంలో నటించే గొప్ప అవకాశం వచ్చిందని సంతోషం వ్యక్తం చేసింది. ఈ మేరకు సామ్‌కు థ్యాంక్స్ చెప్పింది. 'బేబీ జాన్' చిత్రం 'తెరి' సినిమాకు రీమేక్‌గా రూపొందించిన విషయం తెలిసిందే. దీని తమిళ వెర్షన్‌లో హీరోయిన్‌గా సామ్ నటించింది. ఈ చిత్రం హిందీ రీమేక్ చేయాలని భావించిన చిత్ర బృందం సమంతను సంప్రదించగా.. సామ్ తన పేరును సూచించిందని కీర్తి సురేశ్ తాజాగా వెల్లడించింది. తమిళంలో సమంత పోషించిన పాత్రను హిందీలో తాను చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపింది. ఈ సినిమాతో బాలీవుడ్‌కు ఎంట్రీ ఇవ్వడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభూతి అని పేర్కొంది. ఈ సినిమా కోసం సమంత తన పేరు చెప్పగానే తాను భయపడ్డానని.. అయితే సమంత తనకు ఎంతో మద్దతు ఇచ్చిందని పేర్కొంది. సమంత ఇచ్చిన ధైర్యంతోనే సినిమాను పూర్తి చేశానని చెప్పుకొచ్చింది. ఈ విషయంలో సమంతకు కీర్తి సురేశ్ కృతజతలు తెలిపింది.






## ఆ ట్రెండ్‌ను అంగీకరించాల్సిందే..? : మోహన్‌లాల్

సీనియర్ హీరోలు తమ చిత్రాల్లో యువ నాయికలతో జోడీ కట్టడం, తెరపై వారితో రొమాన్స్ పండించడం భారతీయ చిత్రసీమలో సాధారణమే. అయితే ఈ ధోరణి పట్ల అసంతృప్తి వ్యక్తం చేసేవాళ్లు చాలా మంది కనిపిస్తారు. అరవై, డబ్బు ఏళ్లు దాటిన హీరోలు కూడా అప్పుడే ఇండస్ట్రీలోకి వచ్చిన యువ కథానాయికలతో ఆడిపాడటం ఏంటనే విమర్శలు కూడా వస్తుంటాయి. తాజాగా వీటిపై మలయాళ అగ్ర హీరో మోహన్‌లాల్ స్పందించారు. చక్కటి ఆరోగ్యం, తెరపై ఫిట్‌గా కనిపిస్తామనే ఆత్మవిశ్వాసం ఉంటే కథానాయకులకు వయసు ఏమాత్రం సమస్య కాబోదని చెప్పారు. స్టార్‌డమ్ సంపాదించుకున్న హీరోలు ఇండస్ట్రీలో చాలా కాలం రాణిస్తారు కాబట్టి ఈ విషయం గురించి ఆలోచించొద్దన్నారు. ఆయన మాట్లాడుతూ 'ఈ ట్రెండ్ ఇండస్ట్రీలో ఎన్నో ఏళ్ల నుంచి ఉంది. ఆరోగ్యం సహకరిస్తే వందేళ్ల వరకైనా నటించొచ్చు. నటీనటులకు పాత్రల ఎంపిక చాలా ప్రధానం. క్యారెక్టర్‌లో కంఫర్టబుల్‌గా ఫీల్ అవడం ముఖ్యమైన అంశం. వీటి ఆధారంగానే తమ పక్కన నటించే వారి గురించి నిర్ణయం తీసుకోవాలి. ప్రేక్షకుల ఆదరణ ఉంటే ఇలాంటి విషయాల గురించి పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు' అని చెప్పారు. ఇటీవలే ఆయన పాన్ ఇండియా ఫాంటసీ చిత్రం 'బరోజ్' ప్రేక్షకుల ముందుకొచ్చింది.

## భగీరథమ్మ చెరువులో ఆక్రమణల కూల్చివేత

- ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా



**హైదరాబాద్,డిసెంబర్31( వెలుతురు):**
హైదరాబాద్ ఖాజాగూడ భగీరథమ్మ చెరువులోని అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. బఫర్ జోన్ లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను కుల్చివేస్తున్నారు ఖాజాగూడా భగీరథమ్మ చెరువు ఆక్రమమణలపై స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఇటీవలే భగీరథమ్మ చెరువులోని ఆక్రమణలను పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. ఈ క్రమంలో డిసెంబర్ 31న బఫర్ జోన్ లో ఏర్పాటు చేసిన షెడ్ లు,ఆక్రమణలను కూల్చివేసింది.నాలుగు ఎకరాల్లో ఆక్రమంగా వేసిన ఫెన్సింగ్‌ను హైడ్రా సిబ్బంది తొలగించారు. 20కి పైగా దుకాణాలను తొలగించారు. నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోనే దుకాణాలను ఎలా ఖాళీ చేయాలంటూ వ్యాపారుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణలను తొలగిస్తోంది.

## సమిష్టి కృషితో వికసిత భారత్

- కొత్త సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా మోడీ



**న్యూఢిల్లీ,డిసెంబర్31( వెలుతురు):**
నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలను ఉద్దేశిస్తూ.. పోస్టు పెట్టారు. ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలను గురించి వివరిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు. 'సమష్టిగా ప్రయాత్నించి.. 2024లో అనేక విజయాలు అందుకున్నాం. 2025లో మరింత కష్టపడి పనిచేసి వికసిత్ భారత్ కలను సాకారం చేసుకుందాం' అని మోదీ పేర్కొన్నారు. దీనితో పాటు ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలకు సంబంధించిన వీడియోను ఆయన పంచుకున్నారు. ఈ వీడియో ఒక ఏడాది కాలంలో సాధించిన పురోగతి, ఐక్యత, వికసిత్ భారత్ వైపు వేసిన అడుగులను గుర్తుచేస్తుందన్నారు.

## సిఐ దురుసు ప్రవర్తనపై న్యాయవాదుల నిరసన

**అనంతపురం,డిసెంబర్31( వెలుతురు):**
అనంతపురం జిల్లా బార్ అసోసియేషన్ కు చెందిన సీనియర్ న్యాయవాది బివి శేషాద్రి పట్ల దురుసుగా ప్రవర్తించి అతని చావుకు కారణమైన అనంతపురం త్రీటౌన్ సీఐ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గిద్దలూరు బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి మంగళవారం తమ నిరసనలు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సీఐ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.
దల్లేవాల్‌కు వైద్య సాయం

## మరింత గడువు కోరిన పంజాబ్ ప్రభుత్వం

- జనవరి 2కు విచారణ వాయిదా వేసిన సుప్రీం

**న్యూఢిల్లీ,డిసెంబర్31 వెలుతురు):**
రైతుల డిమాండ్ల సాధనకై రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ గత 36 రోజులుగా అమరణ నిరహార దీక్ష కొనసాగిస్తున్నారు. దీంతో ఆయన ఆరోగ్యం రోజు రోజుకు క్షీణిస్తుండటం తో తగిన వైద్య సహాయం అందించాలని డిసెంబర్ 20న సుప్రీంకోర్టు పంజాబ్ సర్కార్ కి ఆదేశాలు జారీ చేసింది.
దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించడానికి తమకు మరింత సమయం కావాలని ప్రభుత్వం కోరడంతో.. దానికి ఒప్పుకున్న న్యాయస్థానం తదుపరి విచారణను జనవరి 2వ తేదీకి వాయిదా వేసింది. అయితే, పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్లతో నవంబర్ 26 నుంచి జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ పంజాబ్‌- హర్యానా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం దగ్గర దీక్ష చేపట్టారు. దీంతో ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో తక్షణమే వైద్య సహాయం అందించాలని అత్యున్నత న్యాయస్థానం అక్కడి ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. కానీ, దల్లేవాల్‌కు వైద్యం అందించడానికి వెళ్తే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయి.. కనీసం ఐవీ ఫ్లూయిడ్స్‌నైనా ఇవ్వడానికి అవకాశం రావడం లేదని సుప్రీంకోర్టు ముందు పంజాబ్ ప్రభుత్వం నిస్సహాయత వ్యక్తం చేసింది. కాగా, బలవంతంగా తరలిస్తే ఇరువైపులా ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని సుప్రీంకోర్టులో పంజాబ్ సర్కార్ తేల్చి చెప్పింది. దీనికోసం మరింత సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని అడగటంతో.. ప్రభుత్వం విన్నపం మేరకు కోర్టు మరో మూడు రోజుల గడువు ఇచ్చిందని పంజాబ్ ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ గుర్మీందర్ సింగ్ వెల్లడించారు. నిరసన తెలియజేస్తున్న రైతులతో అధికారులు చర్చలు కొనసాగిస్తున్నారు.. దల్లేవాల్‌ను సమీపంలోని తాత్కాలిక ఆసుపత్రికి తీసుకెళ్లడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.

# రేషన్ బియ్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం

- మాజీమంత్రి పేర్ని నాని మెడకు బిగుస్తున్న ఉచ్చు
- నానిని ఎ6గా చేరుస్తూ పోలీసుల కేసు న మోదు





**మచిలీపట్నం,డిసెంబర్31( వెలుతురు):**
రేషన్ బియ్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది.రేషన్ బియ్యం మాయం వ్యవహారంలో వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై కేసు నమోదైంది. ఆయన్ను ఏ6గా చేరుస్తూ మచిలీపట్నం తాలూకా పీఎస్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. పేర్ని నాని ఆదేశాల మేరకే లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. కేసు నమోదైన నేపథ్యంలో ఆయన పరారీలో ఉన్నారు. త్వరలోనే పోలీసులు అరెస్ట్ చేసే అవకాశముంది. రేషన్ బియ్యం కుంభకోణంలో పేర్నినాని చుట్టు ఉచ్చు బిగిస్తోంది. బియ్యం మాయం కేసులో ప్రధాన సూత్రధారిగా నాని ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కాగా ఏపీ హైకోర్టులో పేర్ని నాని ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. లంచ్ మోషన్ వేశారు. మచిలీపట్నంలో రేషన్ బియ్యం మాయం కేసులో పోలీసులు పేర్నినానిని ఏ6 గా కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై కోర్టులో వాదనలు జరుగుతున్నాయి. మరోవైపు రేషన్ బియ్యం మాయం కేసులో ఇప్పటికే నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారికి మచిలీపట్నంలోని స్పెషల్ మొబైల్ జడ్జి 12 రోజుల రిమాండ్ విధించారు. దీంతో నిందితులను మచిలీపట్నం సబ్‌జైలుకు తరలించారు. ఈ కేసులో పేర్ని నాని సతీమణి జయసుధను ఏ1గా పోలీసులు పేర్కొన్నారు. ఆమెకు న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఇప్పటికే అరెస్టయిన నలుగురు నిందితుల్లో గోదాము మేనేజర్ మానస్ తేజ, పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి, రైస్ మిల్లు యజమాని బొర్రా ఆంజనేయులు, లారీ డ్రైవర్ బోట్ల మంగరాజు ఉన్నారు. వైకాపా హయాంలో జయసుధ పేరిట గోదామును పేర్ని నాని నిర్మించారు. దాన్ని పౌరసరఫరాల శాఖకు అ÷-దదెకు ఇచ్చారు. ఇటీవల ఆ గిడ్డంగిని అధికారులు తనిఖీ చేశారు. ఈ క్రమంలో బియ్యం నిల్వల్లో వ్యత్యాసాన్ని గుర్తించారు. పెద్ద ఎత్తున పీడీఎస్ బియ్యం మాయమైనట్లు తేల్చారు. గోదాము మేనేజర్ మానస్‌తేజ, పౌరసరఫరాల అధికారి కోటిరెడ్డి మిగిలిన ఇద్దరి బ్యాంకు ఖాతాల లావాదేవీల్లో సుమారు రూ.25 లక్షల నుంచి రూ.30లక్షల మేర లావాదేవీలు జరిగాయని పోలీసులు గుర్తించినట్లు సమాచారం. వీటి ఆధారంగానే మిగిలిన నిందితులను గుర్తించినట్లు తెలుస్తోంది. మరోవైపు పేర్ని నాని కుటుంబంలోని పలువురి ఖాతాలకు కూడా మానస్‌తేజ ఖాతా నుంచి డబ్బు లావాదేవీలు జరిగాయని ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. కేసు విచారణలో భాగంగా సివిల్ సప్లయిస్ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డిని సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే గోడౌన్ మేనేజర్ మానస తేజాను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో కోటిరెడ్డి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే బియ్యం మాయం అయినట్లు తనపై అనుమానం రాకుండా ముందుగానే కోటిరెడ్డి ఫిర్యాదు చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా రేషన్ బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి పేర్ని జయసుధకు కోర్టు ముందస్తు బెయిలు మంజూరు చేసింది. సోమవారం కృష్ణాజిల్లా కోర్టు ఆమెకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ కేసులో పోలీస్ విచారణకు సహకరించాలంటూ పేర్ని జయసుధకు జిల్లా కోర్టు న్యాయమూర్తి ఆదేశించారు. ఈ మేరకు న్యాయమూర్తి జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. బందరు మండలం పోట్లపాలెంలో సమీపంలో పేర్ని నాని తన భార్య జయసుధ పేరు మీద.. బఫర్ గోడౌన్ నిర్మించారు. అయితే వార్షిక తనిఖీల్లో భాగంగా ఇటీవల ఆ గోడౌన్లలో పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు తనిఖీలు చేపట్టారు. అయితే గోడౌన్‌లో ఉన్న బియ్యం నిల్వకు.. అధికారిక పత్రాల్లో ఉన్న నిల్వలకు భారీ వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. ఆ క్రమంలో దీనిపై మాజీ మంత్రి పేర్ని నాని భార్యను వివరణ కోరారు. వే బ్రిడ్జ్ సరిగ్గా పని చేయడం లేదంటూ.. తొలుత పేర్ని నాని వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. దీంతో పేర్ని జయసుధకు ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. దాంతో బియ్యం షార్టేజ్‌కు సంబంధించి.. 1.79 కోట్ల డీడీని ప్రభుత్వానికి ఆమె చెల్లించారు. మరోవైపు ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. అందులోభాగంగా గోడౌన్‌లో మొత్తం 378 మెట్రిక్ టన్నుల బియ్యం షార్టేజ్ వచ్చినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో అదనంగా మరో రూ. 1.67 కోట్లు చెల్లించాలంటూ పేర్ని జయసుధకు జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ సోమవారం నోటీసులు జారీ చేశారు. ఈ వ్యవహారంపై పేర్ని కుటుంబం ఎలా స్పందిస్తుందనే చర్చ జిల్లాలో వాడి వేడిగా నడుస్తోంది. వార్షిక తనిఖీల్లో పేర్ని నాని సతీమణికి సంబంధించిన గోడౌన్లలో రేషన్ బియ్యం మాయం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అంతేకాదు.. ఈ బియ్యం మాయం కేసులో తమ తప్పు ఒప్పుకున్నట్లుగా ప్రభుత్వానికి కోట్లాది రూపాయిలు సైతం చెల్లించడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మరింది. అలాగే ఈ వ్యవహారంపై తీవ్ర చర్చ సాగుతోన్న సమయంలో.. మాజీ మంత్రి పేర్ని నాని సరైన రీతిలో స్పందించక పోవడం పట్ల విమర్శలు సైతం వెల్లువెత్తాయి.

## అడ్డగోలు హామీలతో ప్రజలను మోసం చేసిన రేవంత్‌రెడ్డి


- రైతులను రాబందుల్లా దోపిడీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్




**హైదరాబాద్, డిసెంబర్ 31 ( వెలుతురు):**
అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని వర్గాలను నట్టేట ముంచుతుందని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రైతులకు రైతుబంధు డబ్బులు జమ చేయకపోగా కాంగ్రెస్ రాబందులు ఉల్టా రైతులనే దోపిడీ చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. జోగులాంబ జిల్లా ఐజ మండలంలో ఆర్డీఎస్ కెనాల్ కింద పండించిన వరి ధాన్యాన్ని గవర్నమెంట్ ఐకేపీ సెంటర్ల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. చాలా చోట్ల మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్ల అకౌంట్‌ను తమ గుప్పిట్లో పెట్టుకొని ఇదే అదనుగా ఐకేపీ సెంటర్ల దగ్గర కాంగ్రెస్ నాయకులు రైతులను పెద్ద ఎత్తున మోసం చేస్తున్నారు. క్వింటాల్‌కు నాలుగు కిలోల చొప్పున తక్కువ తూకం వేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.
ఒక ఎకరం 30 క్వింటాలు దిగుబడి వస్తుంది.. కావున క్వింటాల్‌కి నాలుగు కిలోల చొప్పున తీసివేస్తే ఒక ఎకరం మీద రైతు రూ. 3500లు నష్టపోతున్నారు. మళ్లీ హమాలీ పేరిట క్వింటాల్ చొప్పున రూ. 46 వసూలు చేస్తున్నారు. ఈ లెక్క ప్రకారం సగటున ఒక ఎకరానికి ఐకేపీ సెంటర్ల ద్వారా గవర్నమెంట్‌కి విక్రయిస్తే రూ. 4880లు రైతులు నష్టపోతున్నామని ఇక్కడి రైతులు ఆవేదన చెందుతున్నారని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. కేసీఆర్ గవర్నమెంట్‌లో ఎకరాకు పెట్టుబడి సహాయంగా రూ. 5000 అందజేస్తే రేవంత్ రెడ్డి గవర్నమెంట్‌లో ఉల్టా ఎకరాకు రూ. 4880 నష్టపోతున్నారు. మొత్తం రైతుల నుండి దోచుకున్న సొమ్ము ఎకరాకు దాదాపు పదివేల రూపాయలన్న మాట! ఇట్ల గుట్టు చప్పుడు కాకుండా తెలంగాణ రైతులను ఇంకా ఎన్ని చోట్ల దోచుకుంటున్నారో ఈ కాంగ్రెసు కేడీలు! ఒక కన్నేసి ఉంచండి. రైతన్నలారా, తస్మాత్ జాగ్రత్త!! అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

## పులుల సంచారంతో గ్రామీణ ప్రాంతంలో భయాందోళనలు

**నిర్మల్, డిసెంబర్ 31 ( వెలుతురు):**
నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలో చిరుతపులి సంచారం కలకలం సృష్టించింది. మంగళవారం తెల్లవారుజామున మండలంలోని కాల్వ లక్ష్మీనర సింహ స్వామి ఆలయం సమీపంలో నిర్మల్-భైంసా జాతీయ రహదారిపై వాహనదారులకు చిరుతపులి కనిపించింది. దీంతో తమ సెల్‌ఫోన్లలో చిరుతను బంధించారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి. కాగా, చిరుత సంచారంతో సమీపంలోని గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు.



### ఉమ్మడి ఆదిలాబాద్‌ను వణికిస్తున్న పులులు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను పులులు వణికిస్తున్నాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్-మంచిర్యాల జిల్లాల సరిహద్దుల్లో గతంలో ఉన్న రెండు పులులు కాస్తా.. 11కు పెరగడంతో ఇదిగో పులి.. అదిగో టైగర్ అన్న హెచ్చరికలతో స్థానికులు జంకుతున్నారు. పులుల భయంతో రోజువారీ పనులకు వెళ్లేందుకు అటవీ సమీప గ్రామాల ప్రజలు భయపడుతున్నారు. తాజాగా ఎర్రగుంట గ్రామశివారులో అటవీ అధికారులు పులి కదలికలను గుర్తించారు. మంచిర్యాల జిల్లా ముల్కల్లబీట్ పరిధిలోనూ మరో ఆడపులి సంచారాన్ని కనిపెట్టారు. ఇక్కడే మరో ఆడపులి ట్రాప్‌కెమెరాకు చిక్కింది. ఇదే ఏరియాలో మరో మగపులి సంచరిస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు. మందమర్రి, అందుగులపేట, తాండూరు మండలం నీలాయిపల్లి సమీపంలో పులి సంచారం కలకలం రేపుతోంది. బొంబాయిగూడ గ్రామ శివారులోని ఉచ్చమల్లవాగుతోపాటు సమీప పంటచేలల్లో మేకలకాపరులు పులి పాదముద్రలను చూసినట్టు తెలిపారు. పులుల సంచారంతో అలర్ట్ అయిన అటవీశాఖ అధికారులు గ్రామాల్లో చాటింపు వేయిస్తూ అప్రమత్తం చేస్తున్నారు. జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

## భారీగా పెరిగిన మద్యం అమ్మకాలు



**హైదరాబాద్, డిసెంబర్ 31 ( వెలుతురు):**
న్యూ ఇయర్ వేళ రాష్ట్రంలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. నిన్న ఒక్కరోజే మద్యం అమ్మకాల ద్వారా రూ. 402 కోట్ల 62 లక్షల ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరింది. డిసెంబర్ 31 నేపథ్యంలో నిన్నటి నుంచే బెవరేజ్ శాఖ నుంచి భారీగా కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఇప్పటికే మద్యం దుకాణాలకు భారీగా లిక్కర్ చేరింది. నిన్న 3,82,265 కేసుల లిక్కర్, 3,96,114 కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఇవాళ లిక్కర్ అమ్మకాలు మరింత పెరిగే అవకాశం ఉంది.

### అర్ధరాత్రి వరకు మద్యం షాపులు ఓపెన్

డిసెంబర్ 31న వైన్స్ షాపులు సమయ వేళలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్ధరాత్రి వరకు వైన్ షాపులు తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అలాగే బార్‌లు, రెస్టారెంట్‌లు కూడా తెల్లవారుజామున 1:00 గంటల వరకు తెరిచి ఉంచేందుకు అనుమతి ఇచ్చింది ప్రభుత్వం. ఈ మార్పులను ధృవీకరిస్తూ ఎక్సైజ్ శాఖ శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

## ల్యాబ్‌లో పనిచేస్తున్న ఉద్యోగిపై కత్తితో దాడి

**పెద్దపల్లి, డిసెంబర్ 31 వెలుతురు):**
పెద్దపల్లి జిల్లాలో ఘోరం జరిగింది. గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఓ గుర్తు తెలియని వ్యక్తి కత్తులు, తల్వార్‌లతో రెచ్చిపోయాడు. కంప్యూటర్ ల్యాబ్‌లో పని చేస్తున్న ఉద్యోగిపై కత్తి, తల్వార్‌తో విచక్షణారహితంగా దాడి చేశాడు. విద్యార్థులు చూస్తుండగానే ఈ ఘటన జరిగింది. భయంతో విద్యార్థులు పరుగులు పెట్టారు. రక్తపు మడుగులో పడి ఉన్న ఉద్యోగిని చికిత్స నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బాధితుడిని శ్రీనివాస్‌గా గుర్తించారు. శ్రీనివాస్‌పై దాడికి పాల్పడ్డ వ్యక్తి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ దాడికి గల కారణాలు తెలియాల్సి ఉంది. శ్రీనివాస్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com